News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 05 | సంచిక :240 | ఖమ్మం | ఆదివారం, అక్టోబర్ 4, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## వాయుసేనకు ప్రతి ఏటా 36- 40 విమానాలు అవసరం



- ఫైటర్ స్క్వాడ్రన్ల సంఖ్య తగ్గిపోవడంపై ఐఏఎఫ్ చీఫ్ ఏపీ సింగ్ ఆందోళన
- దేశ సైనిక బలం విషయంలో వాయుసేన చాలా కీలకమని వెల్లడి
- ఏఐ ద్వారా ఎయిర్‌ఫోర్స్‌ను బలోపేతం చేస్తామని ప్రకటన
- "అడ్వాన్స్‌డ్ మీడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ ఐదో తరం ఫైటర్ ప్రోగ్రామ్‌లో జాప్యం జరిగితే మనం ఇతర ప్రత్యామ్నాయాలకు మళ్లాల్సి ఉంటుంది.

# ఆస్పత్రుల నిర్మాణాల్లో వేగం పెంచండి

- విద్యా, వైద్యంపై జిల్లాల వారీగా ప్రతి వారం సమీక్షించాలి
- డిసెంబరులో భారత్ ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ సమ్మిట్..
- ఆస్పత్రుల నిర్మాణం పూర్తయ్యే నాటికి సిబ్బంది నియామకాలు పూర్తి చేయాలని మార్గనిర్దేశం
- విద్య, వైద్య శాఖలపై సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి
- ప్రభుత్వ ఆస్పత్రులు, పాఠశాలల్లో సౌకర్యాల కల్పనపై అధికారులకు దిశానిర్దేశం
- సీజనల్ వ్యాధులపై అధికారులు అప్రమత్తంగా ఉండాలి
- ప్రభుత్వ ఆస్పత్రుల్లో అవసరమైన అత్యాధునిక పరికరాలను కొనుగోలు చేయాలి
- గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లు, అతిథులు, పెట్టుబడుల విషయంలో పకడ్బందీగా ప్రణాళికలు సిద్ధం చేయాలి



హైదరాబాద్

విద్యా, వైద్యంపై జిల్లాల వారీగా అధికారులు ప్రతి వారం సమీక్షించాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. రాష్ట్రంలో విద్యా, వైద్యంపై సీఎంవో అధికారులతో శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై అధికారులకు ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. నిర్మాణంలోని ప్రధాన ఆస్పత్రులపై సీఎం ఆరా తీశారు. ఎల్బీనగర్, అల్వాల్, వరంగల్, ఉస్మానియా ఆస్పత్రుల పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు. టిమ్స్ ఆస్పత్రుల నిర్మాణం వేగవంతం చేయాలని దిశానిర్దేశం చేశారు. ఎల్బీనగర్, అల్వాల్ టిమ్స్ పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఆస్పత్రుల నిర్మాణం పూర్తయ్యే నాటికి సిబ్బంది నియామకాలు పూర్తి చేయాలని మార్గనిర్దేశం చేశారు. వైద్యులు, ఇతర సిబ్బంది అవసరాలను ముందుగానే గుర్తించాలని సీఎం సూచించారు. అత్యాధునిక వైద్య పరికరాల కొనుగోలును వేగవంతం చేయాలని నిర్దేశించారు. ఆయా ఆస్పత్రులు పూర్తయ్యే నాటికి అన్ని వైద్యసేవలు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించాలని దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ పాఠశాలలు, సోషల్ వెల్ఫేర్ హాస్టళ్లను అధికారులు

వివరాలు 2లో..

## కళ్యాణ లక్ష్మి పథకం స్థానంలో..

# బంగారం




- 'తులం బంగారం' పథకం అమలుకు ప్రభుత్వం లైన్ క్లియర్..!
- తులం బంగారం పథకం అమలుకు రేవంత్ సర్కార్ సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది
- ఈ స్కీమ్ ఎప్పుడెప్పుడు అమలు చేస్తారా? అని ప్రతిపక్షాలు ప్రశ్నిస్తున్నాయి
- దీంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకం మొదలుపెట్టాలని భావిస్తోంది
- దసరా సందర్భంగా ఈ స్కీమ్ ప్రారంభించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది



## అంతా బాగుందనుకుంటే ప్రమాదమే..

- రానున్న ఆర్థిక సవాళ్లపై ఆర్‌బీఐ గవర్నర్ వార్నింగ్
- ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడి పెరుగుతోందన్న ఆర్‌బీఐ గవర్నర్
- ఆర్థిక ముప్పులపై ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలన్న మల్హోత్రా
- ప్రపంచ దేశాల మధ్య విభేదాలు పెరుగుతున్నాయని వెల్లడి
- వాణిజ్య ఆంక్షలు, సరఫరా సమస్యలు ప్రభావం చూపుతున్నాయని ప్రకటన
- ఆర్థిక సమస్యలు ఒక్కసారిగా బయటపడొచ్చని హెచ్చరిక

# ప్రయాణికులకు ఎంతో సౌకర్యం

- మెట్రోలో మంత్రుల బృందం
- బేగంపేట నుంచి జూబ్లీ చెక్‌పోస్ట్ వరకు ప్రయాణం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు మెట్రోలో ప్రయాణం
- కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన ఉమ్మడి పాస్ విశేషాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రయాణించినట్లు మంత్రుల బృందం తెలిపింది.



హైదరాబాద్

హైదరాబాద్ మెట్రోలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ప్రయాణించారు. నగర ప్రయాణికుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన మెట్రో-ఆర్టీసీ కామన్ పాస్ విశేషాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు మంత్రుల బృందం బేగంపేట నుంచి జూబ్లీ చెక్‌పోస్టు వరకు ప్రయాణం చేశారు. ఈ సందర్భంగా ప్రయాణికులపై ఆర్థిక భారం పడకుండా కాంబో పాస్ తీసుకొచ్చినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆర్టీసీ-మెట్రో కామన్ పాస్‌తో ప్రయాణం మరింత సులభమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. మెట్రో, ఆర్టీసీ సేవల సమన్వయంతో ప్రయాణికులకు ఎంతో సౌకర్యమని తెలిపారు. మెట్రో దిగిన తర్వాత బస్సు కోసం ప్రయాణికులకు ఇక అయోమయం ఉండదన్నారు. ఒకే పాస్‌తో మెట్రో, ఆర్టీసీ ప్రయాణం ప్రయాణికులకు సౌకర్యవంతమైన విధానమని ఆయన కొనియాడారు. కామన్ పాస్ చాలా మంచి, అనుకూలమైన

వివరాలు 2లో..



## ఎల్‌నినో ప్రభావంతో తెలంగాణలో నీటి కొరత

- తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- యాసంగిలో తక్కువ నీటితో పండే పంటల వైపు రైతులు మళ్లాలని సూచించారు.
- పప్పుధాన్యాలు, నూనెగింజల సాగును అన్నదాతలు ప్రోత్సహించాలి
- రైతు నేస్తం 109వ ఎపిసోడ్‌లో రబీ విత్తన పంపిణీని ప్రారంభిస్తాం
- కొన్ని రకాల విత్తనాలకు వందశాతం సబ్సిడీ..

హైదరాబాద్

ఎల్‌నినో ప్రభావంతో తెలంగాణలో నీటి కొరత ఉందని తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. యాసంగిలో తక్కువ నీటితో పండే పంటల వైపు రైతులు మళ్లాలని సూచించారు. స్వల్పకాలిక.. తక్కువ పెట్టుబడి పంటలను ఎంచుకోవాలని నిర్దేశించారు. శనివారం సచివాలయంలో మీడియాతో మంత్రి తుమ్మల మాట్లాడారు. పప్పుధాన్యాలు, నూనెగింజల సాగును అన్నదాతలు ప్రోత్సహించాలని పేర్కొన్నారు. రైతు నేస్తం 109వ ఎపిసోడ్‌లో రబీ విత్తన పంపిణీని

వివరాలు 2లో..

## ఆ ఎన్నికలన్నీ చట్టవిరుద్ధమే



- లోక్‌సభ, అసెంబ్లీలను రద్దు చేయాలి'
- కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే సంచలన డిమాండ్
- కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సంచలన ఆరోపణలు
- దేశంలో అన్ని ఎన్నికలు చట్టవిరుద్ధంగానే నిర్వహిస్తున్నారని వ్యాఖ్యలు
- లోక్‌సభ, అసెంబ్లీలను రద్దు చేసి బ్యాలెట్ పేపర్ పద్ధతిలో మళ్లీ ఎన్నికలు జరపాలని డిమాండ్

## అమిత్ షా తెలంగాణ పర్యటన రద్దు



- చివరి నిమిషంలో కీలక నిర్ణయం!
- తొలుత అక్టోబర్ 4న పర్యటనకు ఖరారైన షెడ్యూల్
- మెదక్, కరీంనగర్‌లో పర్యటనకు ఏర్పాట్లు పూర్తి
- షెడ్యూల్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు
- నిరాశలో బీజేపీ శ్రేణులు



## దేశవ్యాప్త నిరసనలను ఒకే వేదికపైకి తెచ్చేందుకు రాహుల్ శ్రీకారం

- 'సత్యాగ్రహ' డిజిటల్ ప్లాట్‌ఫామ్ ప్రారంభం
- కీలక నిర్ణయం తీసుకున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ
- దేశవ్యాప్త నిరసనలను ఒకే వేదికపైకి తెచ్చేందుకు సత్యాగ్రహ డిజిటల్ ప్లాట్‌ఫామ్ స్టార్ట్
- ఒంటరిగా వినిపించే గొంతుక అణిచివేతకు గురవుతుంది : రాహుల్

# హైదరాబాద్‌లో 'విదేశీయుల'పై నజర్



**హైదరాబాద్:** నగరంలో అక్రమంగా ఉంటున్న విదేశీయులపై పోలీసుల నిఘా ముమ్మరమైంది. వీసా గడువు ముగిసినా నగరంలో కొనసాగుతున్న వారిని గుర్తించేందుకు స్పెషల్ బ్రాంచ్, ఎఫ్‌ఆర్‌ఆర్‌ఓ, స్థానిక పోలీసులు, ఐటీ సెల్ సంయుక్తంగా ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ఇప్పటికే 49 మంది అక్రమంగా ఉంటున్న విదేశీయులను గుర్తించి హోల్డింగ్ సెంటర్లకు తరలించగా.. 12 మందిని స్వదేశాలకు పంపించారు. తనిఖీల్లో నకిలీ కరెన్సీ, డ్రగ్స్, మోసాలు, వ్యభిచారం వంటి పలు అక్రమ కార్యకలాపాలు వెలుగులోకి రావడంతో పోలీసులు మరింత అప్రమత్తమయ్యారు. టొలిచౌకి పోలీస్ స్టేషన్-30, లంగర్ హౌస్-6, మెహదీపట్నం-6, రాజేంద్రనగర్-3, బంజారాహిల్స్-2, సైఫాబాద్-1, గుడిమల్కాపూర్-1 విదేశీయుల వివరాలు నమోదయ్యాయి. స్టూడెంట్ వీసాపై ఇండియాకు వచ్చి, వీసా గడువు ముగిసిన తర్వాత కొందరు విదేశీయులు ఆసుపత్రులకు వచ్చే విదేశీ రోగులకు అనువాదకులుగా (ట్రాన్స్‌లేటర్లు), మధ్యవర్తులుగా పనిచేస్తున్నట్లు తేలింది. వీరు రోగుల నుండి భారీగా రుసుము వసూలు చేయడమే కాకుండా, ఆసుపత్రి బిల్లులో దాదాపు 15 శాతం వరకు కమిషన్ పొందుతున్నట్లు గుర్తించారు. కొందరు విదేశీ మహిళలు వ్యభిచార కార్యకలాపాల్లో పాల్గొంటున్నట్లు వెల్లడైంది. టూరిస్ట్ వీసాపై వచ్చి గడువు ముగిసిన తర్వాత కూడా ఉంటున్న ఒక కెన్యా దేశస్తురాలు వ్యభిచారం చేస్తున్నట్లు గుర్తించారు. ఇళ్లు, ఫ్లాట్లు, హోటళ్లు, గెస్ట్ హౌస్‌లు, సర్వీస్ అపార్ట్‌మెంట్లు.. విదేశీయులకు వసతి కల్పించే వారందరూ తప్పనిసరిగా నిబంధనలను పాటించాలని పోలీసులు సూచించారు. వసతి కల్పించే ముందే విదేశీయుల పాస్‌పోర్ట్, వీసా, ఇతర పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలని.. విదేశీయుల నివాస సమాచారాన్ని అధికారులకు తప్పనిసరిగా సమర్పించాలన్నారు.

# 10 నుంచి బతుకమ్మ వేడుకలు..
# హైదరాబాద్ మొత్తం ఏం చేస్తున్నారంటే?



**హైదరాబాద్:** బతుకమ్మ పండగను ఈ నెల 10వ తేదీ నుంచి 18వ తేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు వెల్లడించారు. బతుకమ్మ వేడుకల ఏర్పాట్లపై శనివారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల కార్యదర్శులు, పోలీస్ అధికారులు హాజయ్యారు. ఈ సందర్భంగా ఈనెల 18వ తేదీన సద్దుల బతుకమ్మను పురస్కరించుకొని ట్యాంక్ బండ్ పై వేలాది మంది మహిళలతో ఉత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్టు సంజయ్ జాజు తెలిపారు. 18వ తేదీ సాయంత్రం 4 గంటలకు సచివాలయం ఎదురుగా ఉండే అమరవీరుల స్మారక కేంద్రం నుంచి వేలాది మంది మహిళలు బతుకమ్మలతో ఊరేగింపుగా వచ్చి ట్యాంక్ బండ్ పైకి చేరుకుంటారని, వీరితోపాటు వందలాది మంది కళాకారులు తమ కళారూపాలతో ర్యాలీగా వస్తారని వివరించారు. ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేసే ప్రత్యేక వేదిక వద్ద జరిగే ఈ బతుకమ్మ ఉత్సవాలకు ప్రజాప్రతినిధులు హాజరవుతారని అన్నారు. ఈ బతుకమ్మ ఉత్సవాలను పురస్కరించుకొని పండగ శోభ వచ్చేలా నగరంలోని ప్రధాన కూడళ్లలో బతుకమ్మలను ఏర్పాటు చేయడమే కాకుండా పలు జంక్షన్ల కేంద్రాల వద్ద విద్యుత్ దీపాలతో అలంకరించాలని ఆదేశించారు. నగరంలోని అన్ని ప్రధాన కార్యాలయాలను కూడా విద్యుత్ దీపాలతో అలంకరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ట్యాంక్ బండ్ పై బతుకమ్మ ఆడేందుకు సమీపంలోని వాడలు, కాలనీలు, బస్తీల నుంచి పెద్ద ఎత్తున మహిళలు వచ్చే అవకాశం ఉండడంతో వారికి ఏ విధమైన ఇబ్బందులూ లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

**నెక్లెస్ రోడ్డులో బతుకమ్మల నిమజ్జన ఏర్పాట్లు**

అదే విధంగా, ట్యాంక్ బండ్ చిల్డ్రన్స్ పార్క్ లో ఉన్న బతుకమ్మ ఘాట్ తో పాటు నెక్లెస్ రోడ్డులో బతుకమ్మల నిమజ్జనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని హెచ్ఎండీఏ, జీహెచ్ ఎంసీ అధికారులను సీఎస్ ఆదేశించారు. సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల మధ్య ట్యాంకు బండ్ పై బతుకమ్మ ఉత్సవాలు జరుగుతుండడంతో ట్రాఫిక్ డైవర్షన్, బారికేడింగ్, కనీస సౌకర్యాల ఏర్పాట్లను చేపట్టాలని తెలిపారు. అమరవీరుల స్మారక కేంద్రం నుంచి ట్యాంక్ బండ్ వరకు ప్రత్యేకంగా బారికేడింగ్, లైటింగ్ సౌకర్యాలను కల్పించాలని సూచించారు. బతుకమ్మ జరిగే పది రోజుల పాటు రవీంద్ర భారతిలో బతుకమ్మ ఉత్సవాలను నిర్వహిస్తుండడంతో అక్కడ కూడా ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలని అన్నారు. రాష్ట్రంలోని అన్ని టూరిజం కేంద్రాలు, ప్రముఖ ప్రాంతాల్లోనూ బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించాలని అన్నారు. బతుకమ్మ ఉత్సవాలను ప్రతిబింబించేలా ఈ సారి ప్రత్యేక లోగోను రూపొందిస్తున్నామని వెల్లడించారు. డిసెంబర్‌లో జరుగనున్న తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌ను కూడా ఈ లోగోలో తెలియచేసే విధంగా రూపొందించనున్నట్టు తెలిపారు.

# కుల, మత రహితులనూ గణించాలి



**హైదరాబాద్:** కులం, మతం పట్టింపులేని వారి వివరాలు కూడా జనగణనలో పరిగణనలోకి తీసుకోవాలని హైదరాబాద్‌కు చెందిన సీనియర్ జర్నలిస్టులు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. 2027 జనగణనలో కుల, మత రహితుల వివరాలు సేకరించాలని కోరారు. ఈ మేరకు తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తమ అస్తిత్వ ప్రకటన ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కు అని దీన్ని గుర్తించి, గౌరవించాలని హైకోర్టు ద్వారా కేంద్రానికి విజ్ఞప్తి చేశారు.

మనదేశంలో వివిధ మత విశ్వాసాలు కలిగిన ప్రజలు మాత్రమే కాకుండా ఎటువంటి మతవిశ్వాసాలు లేని హేతువాదులు, నాస్తికులు, భౌతిక వాదులు, మానవతావాదులతో సహా కమ్యూనిస్టులూ ఉన్నారనీ.. వ్యక్తులుగా, సమూహాలుగా అనేక మంది వారి నిత్య జీవిత ఆచరణలో కుల రహిత, మత రహిత అస్తిత్వంతో ఉన్నారని పిటిషనర్లు సి. వనజ, డీవీ రామకృష్ణా రావు పేర్కొన్నారు. ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సామాజిక, ఆర్థిక సర్వేలో భాగంగా బీసీ కులగణన చేసిన నేపథ్యంలో హైకోర్టు ఆదేశాల మేరకు కుల రహితులను, మత రహితులను కూడా గణించింది. రాష్ట్రంలో 11.96 లక్షల మంది తమని తాము కుల రహితులుగా, మత రహితులుగా ప్రకటించుకున్నారు. రాష్ట్రంలో స్కూలు, కాలేజీ విద్యా స్థాయిలో డీవీ రామకృష్ణారావు, ఎస్ క్లారెన్స్ కృపాళిని దంపతులు 2010, 2017 లలో కోర్టు మెట్లు ఎక్కారు. తమ పిల్లవాడి బర్త్ సర్టిఫికెట్ కోసం డేవిడ్, రూపా దంపతులు కూడా కోర్టులో పోరాటం చేశారు. తెలంగాణలో కుల గణన సందర్భంలో కుల నిర్మూలన సంఘం వేసిన పిటిషన్‌పై వెలువడిన తీర్పు నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కుల రహితులను, మత రహితులను గణించింది. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం జనాభా లెక్కల్లోనూ కుల రహితులను, మత రహితులను గణించమని కోరుతూ 12 మంది వేసిన రిట్ పిటిషన్ 1420/2026, కుల నిర్మూలన సంఘం వేసిన పిటిషన్ 40062/2025 లు హైకోర్టు బెంచ్ ముందుకు రానున్నాయి. ఈ నేపథ్యంలో జనాభా లెక్కల్లో కుల, మత రహితులను గణించమని హైకోర్టు ద్వారా కేంద్ర ప్రభుత్వాన్ని పిటిషనర్లు కోరారు.

## ఎల్‌నినో ప్రభావంతో తెలంగాణలో నీటి కొరత

-మొదటిపేజీ తరువాయి

ప్రారంభిస్తామని చెప్పుకొచ్చారు. ఎన్‌ఎఫ్‌ఎస్‌ఎం, ఎన్‌ఎంఈఓ పథకాల కింద విత్తనాలను పంపిణీ చేస్తునట్లు వెల్లడించారు. ఆయా ప్రాజెక్టుల్లో నీటి నిల్వల ఆధారంగా సాగునీటి ప్రణాళిక రచిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో నీటి పారుదల ప్రణాళిక అమలు చేయాలని సూచించారు.

**పంటలకు స్ప్రింక్లర్లను సబ్సిడీపై అందించేందుకు చర్యలు...**

మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటలను రైతన్నలు ఎంచుకోవాలని మంత్రి తుమ్మల దిశానిర్దేశం చేశారు. వేరుశనగలో నూతన విత్తన రకాలను అభివృద్ధి చేయాలని చెప్పుకొచ్చారు. ఇతర పంటలకు స్ప్రింక్లర్లను సబ్సిడీపై అందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. ఆయిల్‌పామ్ గెలలను వేగంగా ఫ్యాక్టరీలకు తరలించేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అన్నదాతలకు చెల్లింపులను త్వరితగతిన జరిగేలా చూస్తామని మాటిచ్చారు. నూనెగింజల విత్తనాల కోసం రూ.49.35 కోట్లను కేటాయించినట్లు వెల్లడించారు. రాష్ట్రానికి ఇప్పటికే రూ.34.55 కోట్లు విడుదల చేసినట్లు చెప్పారు. 52,425 ఎకరాలకు 29,375 క్వింటాళ్ల విత్తనాలను ధ్రువీకరించినట్లు తెలిపారు.

**కొన్ని రకాల విత్తనాలకు వందశాతం సబ్సిడీ..**

రూ.36.76 కోట్ల సబ్సిడీతో నూనెగింజల విత్తనాలను పంపిణీ చేస్తామని మంత్రి తుమ్మల అన్నారు. వేరుశనగ, కుసుమ, పొద్దుతిరుగుడు, నువ్వుల విత్తనాలను పంపిణీ చేస్తామని వివరించారు. పప్పుధాన్యాల కోసం రూ.34.60 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. 21 జిల్లాల్లో 29,008 క్వింటాళ్ల పప్పుధాన్యాల విత్తనాలను పంపిణీ చేస్తామని అన్నారు. శనగ, మినుము, పెసర విత్తనాలు సబ్సిడీపై పంపిణీ చేస్తామని చెప్పారు. విత్తనాలకు 50 నుంచి 75 శాతం వరకు సబ్సిడీ ఇస్తున్నట్లు తెలిపారు. కొన్ని రకాల విత్తనాలకు వందశాతం సబ్సిడీ ఇస్తున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

## ప్రయాణికులకు ఎంతో సౌకర్యం

-మొదటిపేజీ తరువాయి

విధానమని ప్రయాణికులు అంటున్నట్లు చెప్పారు. మెట్రో ప్రయాణికులకు గమ్యస్థానానికి చేరుకునేలా తొలి కనెక్టివిటీగా ఆర్టీసీ బస్సులను వినియోగించుకోవచ్చని మంత్రి స్పష్టం చేశారు.

**సులభమైన ప్రయాణమే ప్రభుత్వ లక్ష్యం**

మెట్రో--ఆర్టీసీ అనుసంధానాన్ని మరింత విస్తరిస్తామని భట్టి విక్రమార్క వెల్లడించారు. ఇంటి నుంచి గమ్యస్థానం వరకు సులభమైన ప్రయాణమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. భవిష్యత్‌లో మెట్రో--ఆర్టీసీతో పాటు ఆటోలు, ఊబర్ సేవలను అనుసంధానించే ఆలోచనలో ఉన్నట్లు చెప్పారు. చివరి గమ్యస్థానానికి చేరుకునేలా 'లాస్ట్ మైల్ కనెక్టివిటీ'పై దృష్టి పెట్టామని స్పష్టం చేశారు. ప్రజా రవాణా వ్యవస్థను సమగ్రంగా అనుసంధానం చేస్తామన్న ఆయన, ప్రయాణికుల సౌకర్యమే లక్ష్యంగా ఆర్టీసీ--మెట్రో కామన్ పాస్ సేవలను తీసుకొచ్చినట్లు వివరించారు. ఈ సందర్భంగా కామన్ పాస్‌ను అందుబాటులోకి తెచ్చిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్‌లకు భట్టి కృతజ్ఞతలు తెలిపారు.

మెట్రోతో పాటు ఆర్టీసీని కలిపి పాస్ ఇవ్వడం వల్ల ప్రయాణికులకు చాలా ఉపయోగకరం. పబ్లిష్ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్ వైపు ప్రజలను ఆకర్షించేందుకు, ట్రాఫిక్ సమస్య నివారణ, హైదరాబాద్ అభివృద్ధిలో అందరిని భాగం చేసేందుకు ప్రభుత్వం మెట్రో, ఆర్టీసీ కామన్ పాస్ తీసుకొచ్చింది - పొన్నం ప్రభాకర్, రవాణాశాఖ మంత్రి రోజుకు రూ.400 ధర నిర్ణయించిన ఈ పాస్? రెగ్యులర్?గా నగరంలో తిరిగేవారికి మరింత ఉపయోగిపడుతుందని అధికారులు భావిస్తున్నారు.

## ఆస్పత్రుల నిర్మాణాల్లో వేగం పెంచండి

-మొదటిపేజీ తరువాయి

తప్పనిసరిగా సందర్శించాలని ఆదేశించారు. జిల్లాల్లోని ఆస్పత్రులనూ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు.

**అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉండాలి**

విద్య, వైద్య శాఖలపై సీఎంవో అధికారులతో సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి, అధికారులకు కీలక ఆదేశాలిచ్చారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో అవసరమైన అత్యాధునిక పరికరాలను కొనుగోలు చేయాలని సూచించారు. ఆస్పత్రుల నిర్మాణం పూర్తయ్యేనాటికి అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.

**ప్రతివారం సమీక్ష నిర్వహించాలి**

కలెక్టర్లతో పాటు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని సీఎం ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలు, సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్, ఆస్పత్రులను సందర్శించాల్సిందేనని స్పష్టం చేశారు. జిల్లాస్థాయిలో ప్రతీ వారం సమీక్ష నిర్వహించాలని నిర్దేశించారు. సీజనల్ వ్యాధులపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీఎం సూచించారు. పాఠశాలల్లో అవసరమైన చోట మరమ్మతు పనులను చేయాలన్నారు.

లిసీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని అధికారులను సీఎం ఆదేశించారు. అవసరమైన చోట ప్రభుత్వ పాఠశాలల్లో మరమ్మతులు చేపట్టాలని సూచించారు. తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026 ఏర్పాట్లపైనా ముఖ్యమంత్రి సమీక్షించారు. డిసెంబరులో భారత్ ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమ్మిట్ ఏర్పాట్లు, అతిథులు, పెట్టుబడులపై పకడ్బందీ ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. త్వరలో తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను పరిశీలిస్తానని గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లు, అతిథులు, పెట్టుబడుల విషయంలో పకడ్బందీగా ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం సూచించారు. త్వరలోనే ఏర్పాట్లను పరిశీలిస్తానని చెప్పారు. ఈ సమీక్షలో ఎంపీ వేంనరేందర్‌రెడ్డి, సలహాదారు రామకృష్ణారావు, డీజీపీ సీవీ ఆనంద్, సీఎంవో ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి పథకం స్థానంలో.. బంగారం




పేదింటి ఆడబిడ్డలకు తులం బంగారం అందించే పథకం అమలు చేయడానికి తెలంగాణ సర్కార్ సిద్ధమవుతోంది. తాము అధికారంలోకి వస్తే పెళ్లి చేసుకునే పేద కుటుంబాల్లోకి ఆడబిడ్డలకు తులం బంగారం అందిస్తామంటూ కాంగ్రెస్ ఎన్నికలకు ముందు హామీ ఇచ్చింది. ఈ హామీని ఇప్పటివరకు నెరవేర్చకపోవడంతో ప్రతిపక్షాల నుంచి విమర్శలు వస్తున్నాయి. ఈ క్రమంలో తులం గోల్డ్ స్కీమ్ అమలకు రేవంత్ సర్కార్ సన్నద్ధమవుతోంది. దసరా నుంచి ఈ స్కీమ్ అమల్లోకి తీసురావాలని భావిస్తోంది. దసరా నుంచి ఈ పథకాన్ని అమలు చేయాలని సమాలోచనలు చేస్తోంది. కళ్యాణలక్ష్మి పథకం స్థానంలో దీనిని అమలు చేయనున్నారని చెబుతున్నారు.

**కళ్యాణ లక్ష్మి పథకం స్థానంలో..**

ప్రస్తుతం కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా పెళ్లి చేసుకునే ఆడబిడ్డలకు ఆర్థిక సాయం అందిస్తున్నారు. ఇక నుంచి ఆర్థిక సాయం కాకుండా తులం గోల్డ్ అందించాలని ప్రభుత్వం భావిస్తోంది. పుస్తెలు, మట్టెల రూపంలో తులం బంగారం అందించాలని భావిస్తోంది. దసరా నుంచి ఈ కొత్త పథకాన్ని ప్రారంభించే యోచనలో ఉన్నట్లు ప్రభుత్వం అధికార వర్గాలు చెబుతున్నాయి. దసరా పెద్ద పండుగ కావడంతో ఆ రోజున ఈ స్కీమ్ లాంచ్ చేయాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే దసరా కానుకగా మరికొన్ని కార్యక్రమలను ప్రభుత్వం ప్రారంభించనుందని సమాచారం. కొత్త ఆసరా పింఛన్లను కూడా దసరా నుంచి అందించనుందని తెలుస్తోంది. ఇటీవల అర్హుల నుంచి దరఖాస్తులను ఆహ్వానించగా.. లక్షలాది మంది అప్లై చేసుకున్నారు. దీంతో వారి దరఖాస్తులను పరిశీలిస్తోంది.

**దసరా సందర్భంగా కొత్త పింఛన్లు**

త్వరలో సామాజిక పించన్లకు సంబంధించి అర్హుల జాబితా సిద్ధం చేయనుండగా.. దసరా నుంచి కొత్త పింఛన్లను అందించనుందని తెలుస్తోంది. అలాగే బతుకమ్మ చీరల పంపిణీ కూడా త్వరలో ప్రారంభం కానుంది. ఈ సారి చీరల డిజైన్ కూడా మార్చారు. త్వరలో బతుకమ్మ వస్తుండటంతో వీటిని పంపిణీకి సిద్ధం చేయనున్నారు. అలాగే ఉద్యోగులకు రెండు డీఏలను విడుదల చేసేందుకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దసరా సందర్భంగా వీటిని విడుదల చేయనున్నారు. అలాగే కేసీఆర్ కిట్ తరహాలోనే మరో పథకం కూడా దసరా సందర్భంగా ప్రారంభించాలని ప్రభుత్వం భావిస్తోంది. దీని వల్ల ప్రభుత్వ ఆస్పత్రుల్లో డెలివరీలు పెరుగుతాయని అధికారులు చెబుతున్నారు. ఇలా దసరాకు అనేక పథకాలను ప్రారంభించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

- వారంలో 27 సైబర్ ఫిర్యాదులు నమోదు
- లోన్ యాప్‌లు, ఆన్‌లైన్ ఉద్యోగాలు, పెట్టుబడులు, సోషల్ మీడియా మోసాలపై ప్రత్యేక దృష్టి
- తెలియని వ్యక్తుల మాటలు నమ్మి డబ్బులు బదిలీ చేయవద్దు
- సైబర్ మోసానికి గురైన వెంటనే 1930కు సంప్రదించాలి
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్



**సికె.న్యూస్. ప్రతినిధి.ఆదిలాబాద్** ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, వాట్సాప్ మెసేజ్‌లు, సోషల్ మీడియా లింకులు, ఆన్‌లైన్ ఆఫర్లను నమ్మి డబ్బులు బదిలీ చేయవద్దని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ సూచించారు. గత వారం రోజుల్లో జిల్లాలో మొత్తం 27 సైబర్ ఫిర్యాదులు నమోదైనట్లు తెలిపారు. వివిధ రకాలుగా ప్రజలను మోసం చేస్తున్న సైబర్ నేరగాళ్లపై ప్రత్యేక దృష్టి సారించి, అందిన ఫిర్యాదులపై సంబంధిత పోలీస్ స్టేషన్ల ద్వారా దర్యాప్తు కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు. సైబర్ నేరగాళ్లు రోజురోజుకు కొత్త పద్ధతులను అనుసరిస్తున్నందున ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలిపారు. న్యూ, ా×చీ, జ౦౦, ఖూ× ా×చీ, బ్యాంకు ఖాతా వివరాలు, వ్యక్తిగత ఫోటోలు వంటి రహస్య సమాచారాన్ని ఎవరితోనూ పంచుకోవద్దని, అనుమానాస్పద లింకులను క్లిక్ చేయవద్దని సూచించారు. ఆన్‌లైన్ ఉద్యోగాలు, పెట్టుబడులు, లోన్లు, షాపింగ్ ఆఫర్లు, మ్యాట్రిమోనియల్ పరిచయాల పేరుతో ఎవరైనా డబ్బులు కోరితే ముందుగా పూర్తి వివరాలను నిర్ధారించుకోవాలని తెలిపారు. సైబర్ మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా 1930కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని, సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని జిల్లా ఎస్పీ కోరారు.

**జిల్లాలో నమోదైన పలు సైబర్ విధాల ఫిర్యాదుల వివరాలు.**

1. లోన్ యాప్ పేరుతో బెదిరింపులు
మావల ప్రాంతానికి చెందిన వ్యక్తి సత్యమంగళం వృద్ధి అనే లోన్ యాప్ ద్వారా రుణం తీసుకుని తిరిగి చెల్లించినప్పటికీ, ఇంకా డబ్బులు చెల్లించాలని, లేకపోతే కుటుంబ సభ్యులకు న్యూడ్ ఫోటోలు పంపుతామని సైబర్ నేరగాళ్లు బెదిరిస్తున్నట్లు ఫిర్యాదు చేశారు. అనధికారిక లోన్ యాప్‌లను ఉపయోగించవద్దని పోలీసులు సూచించారు.

2. వాట్సాప్ ఖాతా హ్యాక్ చేసి రూ.50,000 మోసం
ఆదిలాబాద్-2 టౌన్ పరిధిలో ఒక వ్యక్తి సోదరి వాట్సాప్ ఖాతాను సైబర్ నేరగాళ్లు హ్యాక్ చేసి, అత్యవసరంగా ఆసుపత్రిలో ఉన్నానని నమ్మించి రూ.50,000 ఫోన్‌పే ద్వారా బదిలీ చేయించుకున్నట్లు ఫిర్యాదు నమోదైంది. ఇలాంటి సందేశాలు వచ్చినప్పుడు సంబంధిత వ్యక్తికి నేరుగా ఫోన్ చేసి నిర్ధారించుకోవాలని సూచించారు.

3. పార్ట్‌టైమ్ ఉద్యోగం పేరుతో రూ.9.56 లక్షల మోసం
ఆదిలాబాద్-1 టౌన్ పరిధిలో ఒక వ్యక్తికి టెలిగ్రామ్ ద్వారా పార్ట్‌టైమ్ ఉద్యోగం పేరుతో పరిచయం ఏర్పరచుకుని, టాస్కుల పేరుతో డబ్బులు పెట్టుబడి పెట్టించారు. ఖాతా మైనస్‌లో ఉందంటూ మరిన్ని డిపాజిట్లు చేయించుకుని మొత్తం సుమారు రూ.9.56 లక్షలు మోసం చేసినట్లు ఫిర్యాదు చేశారు.

4. మ్యాట్రిమోనియల్ మోసం.. రూ.98,150 నష్టం
ఆదిలాబాద్-2 టౌన్ పరిధిలో ఒక మహిళకు ఆన్‌లైన్‌లో పరిచయమైన వ్యక్తి తాను అమెరికా నుంచి వచ్చానని, బంగారం మరియు నగదు తీసుకొస్తున్నానని నమ్మించాడు. ముంబై విమానాశ్రయంలో అధికారులు పట్టుకున్నారని చెప్పి పన్నులు, కరెన్సీ మార్పిడి పేరుతో పలు విడతల్లో రూ.98,150/- చెల్లింపులు చేయించినట్లు ఫిర్యాదు నమోదైంది.

5. ఇన్‌స్టాగ్రామ్ ట్రేడింగ్ పేరుతో మోసం
నేరడిగొండ ప్రాంతానికి చెందిన బాధితురాలిని ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఆన్‌లైన్ ట్రేడింగ్‌లో అధిక లాభాలు వస్తాయని నమ్మించి, మొదట రూ.999, అనంతరం వివిధ ఫీజుల పేరుతో డబ్బులు వసూలు చేశారు. మొత్తం రూ.10,997/- చెల్లించిన అనంతరం నిందితులు స్పందించకుండా మోసం చేసినట్లు ఫిర్యాదు చేశారు.

ఇలాంటి మోసాల పట్ల అప్రమత్తంగా ఉంటూ అనుమానాస్పద లావాదేవీల పై అనుమానాస్పద వ్యక్తులపై వెంటనే 1930 లేదా డయల్ 100/112 ద్వారా పోలీసు యంత్రాంగానికి సమాచారం అందించి ఫిర్యాదు చేయాలని సూచించారు.

## పబ్బు రాజు గౌడ్ గారిని పరామర్శించిన ధర్మోజి గూడెం సర్పంచ్ జువ్వి నరసింహ



**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్) అక్టోబర్ 3:**కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్ తల్లి పబ్బు వజ్రమ్మ ఇటీవల మరణించడంతో శనివారం ధర్మోజి గూడెం సర్పంచ్ జువ్వి నరసింహ గ్రామ కాంగ్రెస్ నాయకులతో కలిసి పబ్బు వజ్రమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పబ్బు రాజు గౌడ్ ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ బత్తుల శ్రీహరి , యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు , గ్రామ వార్డు సభ్యులు రాచకొండ భార్గవ్ ,గ్రామ శాఖ అధ్యక్షులు వల్లబోతూ నారాయణ ,గ్రామ వార్డు సభ్యులు ఊదరి శ్రీనివాస్ , మాజీ ఉపసర్పంచ్ కొంతం బుచ్చి రెడ్డి , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఐతరాజు లింగస్వామి , డాకోజీ సతీష్ , వల్లబోతు లింగయ్య, వల్లబోతు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ శ్రేణులు గ్రామ,గ్రామానా పట్టభద్రులను కలసి ఓటు నమోదు చేయించాలి....

- బాసు హనుమంతు నాయుడు అధ్యక్షతన మీాజ పట్టభద్రుల ఓటర్ల నమోదు కార్యక్రమంపై నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన:-
- స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ డా.అంజనేయ గౌడ్
- బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి
- బాసు హనుమంతు నాయుడు బి
- మాజీ మున్సిపల్ చైర్మన్ బీఎస్. కేశవ్




**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :**ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో హైదరాబాద్,రంగారెడ్డి,మహబూబ్ నగర్ జిల్లాల గ్రాడ్యుయేట్ ఎన్నికలు,ఓటర్ల నమోదు కార్యక్రమంపై బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా డా.అంజనేయ గౌడ్ హాజరయ్యారు.. అనంతరం,పార్టీ శ్రేణులకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో బాధ్యతగా వ్యవహరించాల్సిన వ్యూహాలను దిశా నిర్దేశం చేశారు....ఈ సందర్భంగా మాట్లాడుతూ.... ఎమ్మెల్సీ ఎన్నికలు సాధారణ ఎన్నికలకు సెమీ ఫైనల్ లాంటిదని, ఉద్యోగులు,నిరుద్యోగులు తమకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడం వల్ల తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారని గుర్తుచేశారు...ఓటరు నమోదు ప్రక్రియను కార్యకర్తలు చేయాలని ఆదేశించారు.ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధమని అన్నారు.నవంబర్ 2023 వరకు ఏదైనా యూనివర్సిటీలో డిగ్రీ అర్హత పొందినవారు అర్హులని, ఓటరు నమోదుకు నవంబర్ 6 తుది గడువు ఉంటుందని, పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు....పట్టభద్రులందరూ తాజాగా ఓటు నమోదు చేసుకోవాలని పార్టీ శ్రేణులు గ్రామగ్రామానా పట్టభద్రులతో కలిసి నమోదు చేయించాలని,43 నియోజకవర్గ పరిధిలోని ఎమ్మెల్సీ ఎన్నిక జరుగుతుందని అభ్యర్థి విషయంలో పార్టీ నిర్ణయం శిరోధార్యమని,ఎమ్మెల్సీ విజయంతో ప్రభుత్వానికి చెంప చెల్లుమనించాలని పిలుపునిచ్చారు....

ఈ కార్యక్రమంలో నాగర్ దొడ్డి వెంకట్రాములు,మాజీ జడ్పీటీసీలు బాసు శ్యామల,పద్మ వెంకటేశ్వర రెడ్డి,జి.రాఘవేంద్ర రెడ్డి,కౌన్సిలర్లు చిత్తరి మంజుల రాణి కిరణ్, కమ్మరి సునీత రాము,లత రామకృష్ణ, పులిపాటి వెంకటేష్,చంటన్న, గువ్వల గోపాల్,దుబన్న,మోహన్ యాదవ్, నరసింహులు,సర్పంచులు సాకి డేవిడ్,తిమ్మప్ప,కురవ పల్లయ్య,కోటేష్,పటేల్ జనార్దన్ రెడ్డి,ఆతుకూరి రెహమాన్,లక్ష్మీకాంత్ రెడ్డి,చక్రిధర్ రెడ్డి,అంగడి బసవరాజ్,మోనేష్ మరోజు,గోపాల్,యూసఫ్,ప్రతాప్,శ్రీనివాస్ గౌడ్, ఎస్.రాము,గంజిపేట రాజు, నాగరాజు,రామకృష్ణ,బొప్పాల శ్రీనివాస్, మరియు పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పట్టభద్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు....

## ఇల్లందులపాడు ఆలయాలకు భరోసా

- ఏడాదికి సరిపడా పూజా సామగ్రి వితరణ!
- మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాథం ఉదారత



**మధిర అక్టోబర్ 03(సికె న్యూస్)ప్రతినిధి.**మధిర మున్సిపాలిటీ పరిధిలోని ఇల్లందులపాడు గ్రామంలోని శ్రీ అభయ ఆంజనేయ స్వామి మరియు శ్రీ వినాయక స్వామి ఆలయాల నిత్య పూజా కార్యక్రమాలకు ధూప, దీప, నైవేద్య సామగ్రి కొరత రాకుండా మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాథం ఉదారత చాటుకున్నారు.ఒక సంవత్సర కాలానికి సరిపడే పూజా సామగ్రిని ఆమె శనివారం స్వయంగా వితరణగా అందజేశారు.గ్రామంలోని ప్రతిష్టాత్మకమైన ఈ రెండు ఆలయాల్లో నిత్య పూజలకు ఎలాంటి అంతరాయం లేకుండా క్రమం తప్పకుండా జరగాలనే సదుద్దేశంతో ఆమె ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక భక్తులు గతంలో చేసిన విజ్ఞప్తి మేరకు.. ఒక ఏడాది పాటు పూజలకు అవసరమైన సామగ్రిని ఆమె ఆలయ కమిటీకి అందించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాథం మాట్లాడుతూ,దైవ కార్యాలకు తోడ్పాటు అందించడం ఎంతో ఆనందాన్ని ఇస్తుందని,మధిర ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆ స్వామివార్లను ప్రార్థించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అభయ ఆంజనేయ స్వామి ఆలయ చైర్మన్ సుభాష్, ఆలయ కమిటీ సభ్యులు సూర్యదేవర కోటేశ్వరరావు, పూజారి రాయప్రోలు ఫణికుమార్, భక్తులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో రాజకీయ జోక్యాన్ని సహించం




**అర్హతే ప్రామాణికం కావాలి.. పార్టీ కాదు**

**22 వార్డుల్లో అర్హులైన ప్రతి పేద కుటుంబానికీ న్యాయం చేయాలి: బీఆర్ఎస్ మధిర పట్టణ కమిటీ**

**మధిర అక్టోబర్ 03 (సికె న్యూస్)ప్రతినిధి.**మధిరపేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అర్హతే ఏకైక ప్రామాణికంగా ఉండాలని బీఆర్ఎస్ మధిర పట్టణ కమిటీ డిమాండ్ చేసింది.

ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హతలను పరిశీలించి లబ్ధిదారులను ఎంపిక చేయాల్సి ఉండగా, ఎంపిక ప్రక్రియలో రాజకీయ ప్రమేయానికి అవకాశం కల్పిస్తే మాత్రం ప్రజల తరఫున ప్రశ్నిస్తామని బీఆర్ఎస్ పట్టణ కమిటీ స్పష్టం చేసింది.

అధికారిక మార్గదర్శకాల్లో ధ్రూవ కుటుంబం, సొంత స్థలం లేదా ప్రభుత్వం అందించే స్థలం, స్థానిక నివాసం, ఇల్లు లేని లేదా గుడిసె/తాత్కాలిక ఇంటిలో నివసించే కుటుంబాలకు సంబంధించిన అర్హతలను పేర్కొన్నారు.

కాంగ్రెస్, బీఆర్ఎస్, సీపీఎం, టీడీపీ అని చూడొద్దు

లబ్ధిదారుల ఎంపికలో "ఈయన ఏ పార్టీ? ఈమె ఏ పార్టీ?" అనే ప్రశ్నకు స్థానం ఉండకూడదని, "అర్హత ఉందా లేదా?" అన్నదే ఒక్కటే ప్రశ్న కావాలని బీఆర్ఎస్ పట్టణ కమిటీ పేర్కొంది.

కాంగ్రెస్‌కు చెందిన అర్హుడైనా, బీఆర్ఎస్‌కు చెందిన అర్హుడైనా, సీపీఎంకు చెందిన అర్హుడైనా, టీడీపీకి చెందిన అర్హుడైనా--- ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అర్హత ఉంటే ఇల్లు రావాల్సిందే అని స్పష్టం చేసింది.

అదే సమయంలో పార్టీ పేరు, రాజకీయ సిఫారసు లేదా ఒత్తిడి ఆధారంగా అనర్హులకు లబ్ధి చేకూర్చే ప్రయత్నం జరిగితే మాత్రం తాము తీవ్రంగా వ్యతిరేకిస్తామని తెలిపింది.

22 వార్డుల్లో పారదర్శక పరిశీలన జరపాలి

మధిర పట్టణంలోని 22 వార్డుల్లో అర్హులైన పేద కుటుంబాల వివరాలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని బీఆర్ఎస్ పట్టణ కమిటీ కోరింది.

ఇల్లు లేని కుటుంబాలు, గుడిసెలు లేదా తాత్కాలిక ఇళ్లలో నివసిస్తున్న కుటుంబాలు, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అర్హత కలిగిన కుటుంబాలను గుర్తించి పారదర్శకంగా జాబితా రూపొందించాలని డిమాండ్ చేసింది.

అధికారిక పథకంలో ఎంపికైన లబ్ధిదారులకు ఇంటి నిర్మాణానికి ?5 లక్షల ఆర్థిక సహాయం అందించే నిబంధన ఉంది.

ప్రజల సొమ్ముతో అమలయ్యే పథకం.. అర్హులకే అందాలి

ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమమని, ప్రజల పన్నులు మరియు ప్రభుత్వ బడ్జెట్ ద్వారా నడిచే పథకాల ప్రయోజనాలు నిజమైన అర్హులకు చేరడం ప్రభుత్వ బాధ్యత అని బీఆర్ఎస్ పట్టణ కమిటీ పేర్కొంది.

"ఇది ఏ ఒక్క పార్టీకి చెందిన పథకం కాదు. పేద ప్రజల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకం. కాబట్టి లబ్ధిదారుల ఎంపికలో పార్టీ రంగు కనిపించకూడదు.. అర్హత మాత్రమే కనిపించాలి" అని పేర్కొంది.

అనర్హులకు ఇస్తే ఆధారాలతో ప్రశ్నిస్తాం

అర్హత లేని వ్యక్తులకు ఇళ్లు మంజూరు చేసినట్లు ఆధారాలు లభిస్తే, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు ప్రజల తరఫున ప్రశ్నిస్తామని బీఆర్ఎస్ పట్టణ కమిటీ తెలిపింది.

అలాగే అర్హులైన పేద కుటుంబాలను జాబితా నుంచి తొలగించినట్లు ఏదైనా ఫిర్యాదు వస్తే, ఆ జాబితాలు, అర్హత ప్రమాణాలు, పరిశీలన ప్రక్రియపై స్పష్టత ఇవ్వాలని అధికారులను కోరుతామని పేర్కొంది.

మధిరలో ఇందిరమ్మ ఇళ్ల ఎంపికకు ఒకే ప్రమాణం ఉండాలి---అర్హత. పార్టీ కాదు.. వ్యక్తిగత పరిచయాలు కాదు.. రాజకీయ సిఫారసులు కాదు. 22 వార్డుల్లో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి న్యాయం జరిగే వరకు ప్రజల తరఫున ప్రశ్నిస్తాం" అని బీఆర్ఎస్ మధిర పట్టణ కమిటీ మీడియాకు తెలిపింది.

## సిద్దినేని గూడెం గ్రామం లో భూ భారతి సర్వే



**మధిర అక్టోబర్ 03(సికె న్యూస్)ప్రతినిధి.**మధిర మండలం సిద్దినేని గూడెం గ్రామంలో భూ భారతి సర్వే కార్యక్రమం నిర్వహించారు.తహసీల్దార్ రాంబాబు గ్రామ సర్పంచ్ వేల్పుల వెంకటరావమ్మ ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది గ్రామంలోని భూములను సర్వే చేశారు. ఆధునిక పరికరాలతో భూముల కొలతలు చేపట్టి, రికార్డులను పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో సర్వేయర్లు, గ్రామ పెద్దలు, నాయకులు, రెవెన్యూ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా తహసీల్దార్ రాంబాబు మాట్లాడుతూ.. భూ భారతి చట్టం ద్వారా రైతుల భూ సమస్యలు త్వరగా పరిష్కారం అవుతాయని, ప్రతి ఒక్క రైతు తమ భూ రికార్డులను సరిచూసుకోవాలని సూచించరు.

## మధిర పట్టణంలో వంద పడకల హాస్పిటల్ ని ప్రేవేక్షించిన జిల్లా డిప్యూటీ కలెక్టర్ శ్రీజ



**మధిర అక్టోబర్ 03 (సికె న్యూస్)ప్రతినిధి.** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క ఆదేశానుసారం జిల్లా డిప్యూటీ కలెక్టర్ శ్రీజ మధిర పట్టణంలోని వంద పడకల హాస్పిటల్ ని పర్యవేక్షించి ఆస్పత్రిలో ఉన్నటువంటి సిబ్బందితో సమావేశమైనారు డాక్టర్లు అందరూ కూడా ఉదయం 9 గంటల నుంచి రెండు గంటల వరకు హాస్పటల్లో వర్క్ చేయాలని లేని పక్షంలో ఆబ్సెంట్ వేసి నాకు తెలియపరచాలని సూపరిండెంట్ ని ఆదేశించినారు, ఈ యొక్క కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సామినేని సుజాత రామనాథం మరియు డెవలప్మెంట్ కమిటీ సభ్యులు డాక్టర్ రామనాథం వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి రంగా శ్రీనివాసరావు తన్నీరు రామకృష్ణ జిల్లా కాంగ్రెస్ నాయకులు మిరియాల వెంకటరమణ గుప్తా మండల కాంగ్రెస్ అధ్యక్షులు పారుపల్లి విజయ్ రెండో డివిజన్ కౌన్సిలర్ రమణ నాయక్ పట్టణ నాయకులు చల్లా శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు,,,

## మధిర మండల విద్యాశాఖాదికారిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన చెరుపల్లి శ్రీహరి గారికి శుభాకాంక్షలు తెలియజేసిన పి ఆర్ టి యు నాయకులు





**మధిర అక్టోబర్ 03(సిక్ న్యూస్)ప్రతినిధి.**మధిర మండలం మాటూరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పని చేస్తూ మధిర మండల విద్యాశాఖాధికారిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన చెరుపల్లి శ్రీహరి ని మధిర వీ=జ నందు ూా=ఖ మధిర మండల శాఖ ఆధ్వర్యం లో ూా=ఖ నాయకులు కలుసుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఆర్ బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ శ్రీహరి వీజూా గా బాధ్యతలు చేపట్టడం హర్షించదగిన పరిణామం అని వారి కాలం లో మధిర మండలం విద్యారంగంలో మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులందరితో కలుపుగోలుగా ఉంటూ మాటూరు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులుగా మంచి పేరు తెచ్చుకున్నారని ఇదే ఒరవడితో మధిర మండలాన్ని జిల్లాలోని మొదటి స్థానంలో ఉంచడానికి కృషి చేయాలని కోరారు వారికి జిల్లా శాఖ పక్షాన మధిర మండల శాఖ పక్షాన పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో జిల్లాఅసోసియేట్ అధ్యక్షులు ఆర్ బ్రహ్మారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు జ౦ఎ రవికుమార్ రాష్ట్ర బాధ్యులు ఑వెంకటేశ్వరరావు మధిర మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చిలుకూరి సత్యనారాయణరెడ్డి పోలే సుధాకర్ సీనియర్ నాయకులు కొలగాని ప్రసాదరావు, పిల్లి నరసింహారావు మధిర మండల బాధ్యులు వీనాగేశ్వరరావు, చేడే సతీష్ ఑ శ్యామలరావు, మల్లెల శ్రీనివాస్, ఎ౦చీ రాజు తదితరులు పాల్గొన్నారు..

## రోకలి బండతో భార్యను హతమార్చిన భర్త?

**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల**




ధరూర్ మండలం ఓబులోనిపల్లిలో దారుణ ఘటన

ధరూర్: జోగుళాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలం ఓబులోనిపల్లి గ్రామంలో దారుణ ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన జమ్ములమ్మ అనే మహిళను ఆమె భర్త గోపి రోకలి బండతో దాడి చేసి హత్య చేసినట్లు సమాచారం. భార్యాభర్తల మధ్య జరిగిన వివాదమే ఘటనకు కారణమా? ఇతర కారణాలు ఏమైనా ఉన్నాయా? అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఘటనపై కేసు నమోదు చేసి పూర్తి వివరాలను సేకరిస్తున్నట్లు సమాచారం. జమ్ములమ్మ మృతికి గల అసలు కారణాలు, ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది.

## పేద మెడికల్ విద్యార్థికి 'మాస్' ఆర్థిక చేయూత.




**సి కే న్యూస్.**ఒక నిరుపేద విద్యార్థి చదువుకు సాయం చేయడం అంటే ఆ కుటుంబంలో వెలుగులు నింపడమేనని నిరూపిస్తూ 'మహా ఆది సేవా సమితి' (మాస్) మరోసారి తన ఉదారతను చాటుకుంది. ఖమ్మం జిల్లా మధిర మండలం సిరిపురం గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థి తెల్లూరి కార్తీక్ హైదరాబాద్‌లోని సి.ఎమ్.ఆర్ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ మూడో సంవత్సరం చదువుతున్నాడు. అయితే అతనికి కాలేజీ హాస్టల్, మెస్ ఫీజు చెల్లించడం ఆర్థికంగా భారం కావడంతో 'మాస్' సంస్థ ప్రతినిధులు స్పందించి రూ. 35,000 ఆర్థిక సాయాన్ని అందజేశారు. ప్రత్యేక విరాళం అందించిన అధికారి:విద్యార్థి కష్టాన్ని తెలుసుకున్న ఖమ్మం ఎస్సీ కార్పొరేషన్ ఏఈఓ తెల్లూరి శ్రీనివాసరావు తనవంతుగా రూ. 15,000 ప్రత్యేక విరాళాన్ని అందించారు. చదువు ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని, ఉద్యోగులుగా ఉన్నవారు సమాజానికి తిరిగి సేవ చేయాలనే (పే బ్యాక్ టు సొసైటీ) సదుద్దేశంతో పేద విద్యార్థులను ప్రోత్సహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు.పాల్గొన్న ప్రముఖులు:ఈ కార్యక్రమంలో సాయం అందజేసిన ఎస్సీ కార్పొరేషన్ ఏఈఓ తెల్లూరి శ్రీనివాసరావుతో పాటు 'మాస్' సంస్థ ప్రతినిధులు, ఉద్యోగులు పొట్టపింజేర రామయ్య (ఎస్ఓ), మోదుగు వేలాద్రి (ఎస్టీఓ), ఎక్కిరాల కృష్ణయ్య (టీఏ), కారుమంచి వెంకట కృష్ణ (టీఏ), బొడ్డు వెంకట కృష్ణ (జూనియర్ అసిస్టెంట్) పాల్గొన్నారు. విద్యార్థి కార్తీక్ భవిష్యత్తులో మంచి వైద్యుడిగా సమాజానికి సేవ చేయాలని నాయకులు ఆకాంక్షించారు.

## గద్వాల రూరల్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు, IPS.




జోగుళాంబ గద్వాల్ పోలీస్

**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల**

ప్రజలకు అందుబాటులో ఉండాలి.. ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి.

24ఐ7 గస్తీతో నేరాలు, డ్రంక్ అండ్ డ్రైవ్‌తో రోడ్డు ప్రమాదాల నియంత్రణ.

జిల్లా ఎస్పీ శ్రీ టి. శ్రీనివాసరావు, ఖూా., శనివారం గద్వాల రూరల్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలు, రిసెప్షన్, స్టేషన్ రైటర్, టెక్ టీమ్, బీట్ బుక్స్, జనరల్ డైరీ, సీసీటీఎన్ఎస్ పనితీరును పరిశీలించారు. ఆన్‌లైన్ పనులను ఎప్పటికప్పుడు పూర్తి చేసి పెండింగ్ లేకుండా చూడాలని ఆదేశించారు.

స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ల గస్తీ, బీట్‌ల నిర్వహణ వివరాలను ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు, ఇతర నేరాలకు అడ్డుకట్ట వేయాలని సూచించారు.

డయల్ 112కు సమాచారం అందిన వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్యను పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్లు 24ఐ7 అప్రమత్తంగా గస్తీ నిర్వహించాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలని సూచించారు.

ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించాలని, ప్రజా ఫిర్యాదులపై ఎలాంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని ఎస్పీ ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు.

ఈ తనిఖీలో గద్వాల రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్సై సిహెచ్. శ్రీకాంత్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అక్టోబర్ 4న శంషాబాద్‌లో ఓబీసీ కులగణన సాధనకై భారీ బహిరంగ సభ

- గూడూరు గ్రామ సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా
- సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు



**షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు సి కె న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 03 :** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం ప్రజలు 04 తేదీనాడు శంషాబాద్ మండల్ పరిధిలోని గొల్లపల్లి రోడ్ లో టి పి సి సి ఓ బి సి జాతీయ జనగణనలో ఓబీసీ కులాల గణన చేపట్టాలనే డిమాండ్‌తో టీపీసీసీ ఓబీసీ విభాగం ఆధ్వర్యంలో అక్టోబర్ 4వ తేదీన శంషాబాద్‌లోని గొల్లపల్లి రోడ్డులో నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కొత్తూర్ మండల గూడూరు గ్రామ సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా కాంగ్రెస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, బీసీలకు జనాభా ప్రాతిపదికన న్యాయమైన వాటా, హక్కులు కల్పించేందుకు ఓబీసీ కులగణన ఎంతో కీలకమని అన్నారు. ఈ లక్ష్య సాధన కోసం టీపీసీసీ ఓబీసీ చైర్మన్ స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నేతృత్వంలో నిర్వహిస్తున్న బహిరంగ సభకు మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఓబీసీ కులగణన ఆవశ్యకతను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, బీసీల హక్కుల సాధనకు సంఘీభావం తెలపాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని గూడూరు సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా విజ్ఞప్తి చేశారు

# ఇంటి పన్ను వసూళ్లలో గందరగోళం!

- పాత బకాయిల పేరుతో మళ్లీ వసూళ్లు చేస్తున్నారంటూ గ్రామస్తుల ఆరోపణ
- ఇప్పటికే పన్ను చెల్లించి రశీదులు పొందాం.. మళ్లీ ఎందుకు చెల్లించాలి?



**సికె న్యూస్ । మెదక్ జిల్లా కొల్చారం ప్రతినిధి:**కొల్చారం మండలం, వరిగుంతం: గ్రామ పంచాయతీలో ఇంటి పన్ను వసూళ్ల వ్యవహారం వివాదాస్పదంగా మారింది. 2024--25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఇంటి పన్నును ఇప్పటికే చెల్లించి రశీదులు పొందినప్పటికీ, 2026--27లో పాత బకాయిల పేరుతో మళ్లీ పన్ను చెల్లించాలని కోరుతున్నారని పలువురు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

**రశీదులు ఉన్నా.. బకాయిలు ఎలా?**

గతంలో తాము చెల్లించిన ఇంటి పన్నులకు సంబంధించిన రశీదులు తమ వద్ద ఉన్నాయని గ్రామస్తులు చెబుతున్నారు. అయినప్పటికీ, పాత బకాయిలు ఉన్నాయంటూ మళ్లీ చెల్లించాలని కోరడం పట్ల వారు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. గతంలో చెల్లించిన పన్నులు పంచాయతీ రికార్డుల్లో సక్రమంగా నమోదు అయ్యాయా? ఒకవేళ నమోదు కాకపోతే అందుకు కారణాలేమిటి? అనే అంశాలపై స్పష్టత ఇవ్వాలని కోరుతున్నారు.

**సమగ్ర విచారణ జరపాలని డిమాండ్**

పాత బకాయిల పేరుతో ఎంతమంది గ్రామస్తులను మళ్లీ పన్ను చెల్లించాలని కోరారు? గతంలో చెల్లించిన పన్నుల వివరాలు రికార్డుల్లో ఎందుకు కనిపించడం లేదు? అనే అంశాలపై అధికారులు సమగ్రంగా పరిశీలించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.పంచాయతీ పన్నుల వసూళ్ల రికార్డులు, చెల్లింపుల వివరాలు, జారీ చేసిన రశీదులను పరిశీలించి వాస్తవాలను వెల్లడించాలని కోరుతున్నారు. ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులు విచారణ జరిపి, ఏవైనా అవకతవకలు జరిగినట్లు తేలితే నిబంధనల ప్రకారం బాధ్యులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించి, గ్రామస్తులకు అనవసర ఇబ్బందులు కలగకుండా చూడాలని వారు కోరుతున్నారు.

## అక్టోబర్ 04 శంషాబాద్ గొల్లపల్లి లో ఓబీసీ సభను విజయవంతం చేయాలి

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి
- కొత్తూరులో కాంగ్రెస్ సర్పంచులు, నాయకులు,కార్యకర్తలతో సమావేశం

**షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు సీకే న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 03:** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం శంషాబాద్ మండలం పరిధిలోని గొల్లపల్లిలో ఈ నెల 4వ తేదీన శంషాబాద్‌లో నిర్వహించనున్న ఓబీసీ బహిరంగ సభను విజయవంతం చేయడానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కొత్తూరులో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ గ్రామాల సర్పంచులు,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలకు సభకు సంబంధించిన దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ..జాతీయ జనగణనలో ఓబీసీ కులగణన సాధన కోసం నిర్వహిస్తున్న బహిరంగ సభకు బీసీ సోదరులందరూ పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామం నుంచి బీసీ వర్గాల ప్రజలను సమన్వయం చేసుకుంటూ, ఐక్యతతో శంషాబాద్ సభకు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పిఎస్సిఎస్ చైర్మన్ అంబటి ప్రభాకర్,సర్పంచులు ఉప్పల దయానంద్ గుప్తా,ఎర్రోళ్ల జగన్, బాసు నాయక్,గోవింద్ నాయక్,బోకుల శ్రీరాములు, కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆంజనేయులు,మండల బీసీ సెల్ అధ్యక్షుడు అరవింద్ గౌడ్,మండల ప్రధాన కార్యదర్శి వై.బాబు,కోడిచెర్ల తాండ గ్రామ కమిటీ అధ్యక్షుడు రాము నాయక్, గూడూరు గ్రామ కమిటీ అధ్యక్షుడు సిద్దు గౌడ్,పెంజర్ల గ్రామ కమిటీ అధ్యక్షుడు దేశాల రమేష్,తీగపూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు నరేష్ గౌడ్, మక్తగూడ గ్రామ కమిటీ అధ్యక్షుడు దయ్యాల మల్లేష్,తీగాపూర్ ఆంజనేయులు, శ్రీధర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ శ్రీ భీమలింగేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి రెండు లక్షల 50 వేలు విరాళము



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :**శ్రీ శ్రీ భీమలింగేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి జోగులాంబ గద్వాల జిల్లా డాక్టర్స్ సెల్ మెడికల్ ఢ హెల్త్ వింగ్ ఛైర్మెన్,ఢ రావుస్ హాస్పిటల్ అధినేత . డాక్టర్ ఏ వి ఎల్.నర్సింగరావు డాక్టర్.లక్ష్మికాంతమ్మ భీమలింగేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి లి2,50,000/- (రెండు లక్షల యాభైవేలు రూపాయలు) విరాళంగా అందజేసినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.ఆధ్యాత్మిక సేవలో భాగస్వాములై, ఆలయ నిర్మాణానికి అండగా నిలిచిన డాక్టర్ ఏ వి ఎల్. నర్సింగరావు ఢ డాక్టర్.లక్ష్మికాంతమ్మ కి మరియు కుటుంబ సభ్యులకు శ్రీ భీమలింగేశ్వర స్వామి వారి కృపాకటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, సుఖసంతోషాలతో కుటుంబ సమేతంగా వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నామనారు

## అక్టోబర్ 4న శంషాబాద్‌లో ఓబీసీ కులగణన సాధనకై భారీ బహిరంగ సభ

- సభను విజయవంతం చేయాలి
- ఫరూఖ్‌నగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాయికల్ శ్రీనివాస్



**షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు సి కె న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 03 :** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం ప్రజలు 04 తేదీనాడు శంషాబాద్ మండల్ పరిధిలోని గొల్లపల్లి రోడ్ లో టి పి సి సి ఓ బి సి జాతీయ జనగణనలో ఓబీసీ కులాల గణన చేపట్టాలనే డిమాండ్‌తో టీపీసీసీ ఓబీసీ విభాగం ఆధ్వర్యంలో అక్టోబర్ 4వ తేదీన శంషాబాద్‌లోని గొల్లపల్లి రోడ్డులో నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఫరూఖ్‌నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాయికల్ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రాయికల్ శ్రీనివాస్ మాట్లాడుతూ, బీసీలకు జనాభా ప్రాతిపదికన న్యాయమైన వాటా, హక్కులు కల్పించేందుకు ఓబీసీ కులగణన ఎంతో కీలకమని అన్నారు. ఈ లక్ష్య సాధన కోసం టీపీసీసీ ఓబీసీ చైర్మన్ స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నేతృత్వంలో నిర్వహిస్తున్న బహిరంగ సభకు మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఓబీసీ కులగణన ఆవశ్యకతను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, బీసీల హక్కుల సాధనకు సంఘీభావం తెలపాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని రాయికల్ శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు

# బిజెపి జిల్లా ఓబీసీ కమిటీ కార్యదర్శిగా మంద నరసింహ ముదిరాజ్ ఎన్నిక.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు :వలిగొండ, అక్టోబర్ 3: యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం సంఘం గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు మంద నరసింహ ముదిరాజ్‌ను జిల్లా ఓబీసీ కమిటీ కార్యదర్శిగా నియమించారు.బీజేపీ ఓబీసీ జిల్లా అధ్యక్షుడు పి. రామచందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నరసింహ ముదిరాజ్‌కు ఈ బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. బీజేపీ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ పార్టీ బలోపేతానికి మంద నరసింహ ముదిరాజ్ విశేషంగా కృషి చేస్తున్నారని పార్టీ నాయకులు పేర్కొన్నారు. మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తున్న నాయకుడిగా ఆయనకు గుర్తింపు ఉంది.

పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తూ కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆయన కీలకంగా పనిచేస్తున్నారు.

తనపై నమ్మకంతో జిల్లా ఓబీసీ కమిటీ కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి నరసింహ ముదిరాజ్ కృతజ్ఞతలు తెలిపారు.

బీజేపీ జిల్లా అధ్యక్షుడు అశోక్ గౌడ్, మాజీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్, జిల్లా నాయకులు, వలిగొండ మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు పనిచేస్తూ ఓబీసీ వర్గాల అభ్యున్నతికి తనవంతు కృషి చేస్తానని నరసింహ ముదిరాజ్ అన్నారు.

తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.నరసింహ ముదిరాజ్‌కు జిల్లా ఓబీసీ కమిటీలో బాధ్యతలు దక్కడం పట్ల బీజేపీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

# ఆహార ప్రియుల కోసం ప్రత్యేకంగా నెల్లూరు చేపల పులుసు హోటల్ ఏర్పాటు అభినందనీయం

- ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి
- నెల్లూరు చేపల పులుసు హోటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు సి కె న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 03 : రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ ప్రజలకు ఆహార ప్రియులకు నోరూరించే నెల్లూరు వంటకాలను అందించడమే లక్ష్యంగా షాద్ నగర్ పట్టణంలోని పరిగి రోడ్డులో ముసాని మహేష్ ఏర్పాటు చేసిన 'నెల్లూరు చేపల పులుసు హోటల్ శనివారం అత్యంత వైభవంగా ప్రారంభమైంది.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్సీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ సంప్రదాయ వంటకాల్లో నెల్లూరు చేపల పులుసుకు ఒక ప్రత్యేకమైన స్థానం మరియు మంచి గుర్తింపు ఉందన్నారు.అచ్చమైన నెల్లూరు శైలిలో,నాణ్యమైన మసాలాలు,పచ్చి మామిడికాయ ముక్కల కాంబినేషన్‌తో వండే ఈ ప్రత్యేకమైన రుచులను స్థానిక ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని ఆయన నిర్వాహకులను కొనియాడారు. వ్యాపారపరంగా ఈ హోటల్ విజయవంతం కావాలని,కస్టమర్లకు ఎల్లప్పుడూ నాణ్యమైన,రుచికరమైన ఆహారాన్ని అందించాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అనిత రఘునాథ్ యాదవ్, కేశంపేట సర్పంచ్ సంతోష శ్రీశైలం,మాజీ కౌన్సిలర్లు చింటూ ప్రతాప్ రెడ్డి,పాలమాకుల చెన్నయ్య,చిన్న యాదగిరి,మాజీ సర్పంచ్ తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి,యువ నాయకులు చెరుకు శివ,బంకు శ్రీను,అల్లాడ శేఖర్,సంజీవ రెడ్డి,రమేష్ నాయక్,మధుసూదన్ రెడ్డి,వంశీ,కొమరేష్,గోపాల్ గౌడ్, సంతోష్, అఖిబ్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి,నిరుపేదలకు అండగా,

- బాధిత కుటుంబానికి సహాయం అందజేత,
- ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు రఫీ,



అక్టోబర్ 03 సీ కే న్యూస్ చేగుంట:రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి, వివరాల ప్రకారం, చేగుంట మండలం చందాయిపేట గ్రామానికి చెందిన 19 ఏళ్ల యువకుడు సమీర్, రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం చందాయిపేట గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి,యువకుడి మృతి పట్ల చేగుంట మండల ఉప సర్పంచ్ల ఫోరం, చేగుంట గ్రామ ఉప సర్పంచ్ రఫీ యువకుడి వృత్తి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వెంటనే బాధిత కుటుంబా నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ఈ సందర్భంగా మానవతా దృక్పథంతో బాధిత కుటుంబానికి తన సొంత నిధుల నుండి రూ. 5,000 ఆర్థిక సహాయం అందజేశారు.మృతుని కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని, ప్రభుత్వం నుండి రావాల్సిన సహాయం అందేలా కృషి చేస్తామని ఉప సర్పంచ్ రఫీ హామీ ఇచ్చారు.

# మోటార్ సైకిళ్ల దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు నిందితుల అరెస్ట్.

- రూ.3 లక్షల విలువైన 9 మోటార్ సైకిళ్లు స్వాధీనం.
- సర్కిల్ ఇన్స్పెక్టర్ చరమందరాజు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బత్తిని శ్రీకాంత్ గౌడ్



గరిడేపల్లి సికే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు గరిడేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో మోటార్ సైకిళ్ల దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి సుమారు రూ.3 లక్షల విలువైన 9 మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను హుజూర్‌నగర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చరమందరాజు గరిడేపల్లి పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఈ సమావేశంలో గరిడేపల్లి ఎస్సై బి. శ్రీకాంత్ గౌడ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కేసు వివరాలు :

తేదీ 29-09-2026 రాత్రి కలకోవా గ్రామానికి చెందిన మండవ శివశంకర్ తన యా05జూా1171 నంబర్ గల ఎఖీ డీలక్స్ మోటార్ సైకిల్‌పై కీతవారిగూడెం గ్రామంలోని తన మామ ఇంటికి వచ్చి, రాత్రి సమయంలో ఇంటి ముందు బైక్‌ను నిలిపి నిద్రించాడు. ఉదయం చూడగా గుర్తుతెలియని వ్యక్తులు బైక్‌ను దొంగిలించినట్లు గుర్తించి గరిడేపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు మేరకు గరిడేపల్లి పోలీసులు జతీ.చీశీ.188/2026, ఖ/o 305(ఎ) దీచీూ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా 03-10-2026 ఉదయం సుమారు 9:00 గంటలకు గరిడేపల్లి మండలంలోని కల్మల్చెరువు ఎక్స్ రోడ్ వద్ద ఎస్సై బి. శ్రీకాంత్ గౌడ్ మరియు సిబ్బంది వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, ఇద్దరు యువకులు ఒక మోటార్ సైకిల్‌పై మిర్యాలగూడ వైపు వెళ్తూ పోలీసులను చూసి తప్పించుకునేందుకు ప్రయత్నించారు. పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని విచారించగా మోటార్ సైకిల్ దొంగతనాలకు సంబంధించిన కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి.అరెస్టయిన నిందితులు.

ూా-1. తోకల మధు, వయస్సు: 22 సంవత్సరాలు, వృత్తి: కార్ మెకానిక్, నివాసం: గరిడేపల్లి గ్రామం, మండలం.

ూా-2. కేమ ముగేష్ కుమార్, వయస్సు: 26 సంవత్సరాలు, వృత్తి: కూలీ, స్వస్థలం: గణేశపురం కాలనీ, మడతకులం గ్రామం ఑ మండలం, తిరుప్పూర్ జిల్లా, తమిళనాడు. ప్రస్తుతం గరిడేపల్లిలో నివాసం.

ూా-3. షేక్ జానీపాషా, వయస్సు: 23 సంవత్సరాలు, వృత్తి: బైక్ మెకానిక్, నివాసం: పొనుగోడు గ్రామం, గరిడేపల్లి మండలం.

దొంగతనాల విధానం.

పోలీసుల విచారణలో నిందితులు గతంలో కూడా మోటార్ సైకిళ్ల దొంగతనాలకు పాల్పడినట్లు వెల్లడైంది. 2024లో మధు, ముగేష్ కుమార్ కలిసి కోదాడ పట్టణంలో ఒక జడ్గీ మోటార్ సైకిల్‌ను దొంగిలించి వినియోగించినట్లు తెలిపారు. అనంతరం ఈ ఏడాది జూన్ నెల నుంచి మధు, ముగేష్ కుమార్, ఒక మైనర్ బాలుడు కలిసి సూర్యాపేట, మిర్యాలగూడ, దామరచర్ల, రామన్నపేట, నార్కట్‌పల్లి, కీతవారిగూడెం తదితర ప్రాంతాల్లో మోటార్ సైకిళ్లను దొంగిలించినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. దొంగిలించిన బైక్‌లలో 6 మోటార్ సైకిళ్లను జానీపాషాకు అప్పగించి, వాటిని మరమ్మతులు చేసి విక్రయించేందుకు ప్రయత్నించినట్లు పోలీసులు తెలిపారు. మరిన్ని మోటార్ సైకిళ్లు దొంగిలించి తీసుకురావాలని జానీపాషా నిందితులకు రూ.5,000 అడ్వాన్స్‌గా ఇచ్చినట్లు విచారణలో వెల్లడైంది. దొంగిలించిన మోటార్ సైకిళ్లను విక్రయించి, వచ్చిన డబ్బును అందరూ కలిసి పంచుకోవాలని నిందితులు పథకం వేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.నిందితుల పట్టివేత..లి 03-10-2026 ఉదయం మధు, ముగేష్ కుమార్ ఇద్దరూ కీతవారిగూడెం గ్రామంలో దొంగిలించిన ఒక మోటార్ సైకిల్‌ను పొనుగోడు గ్రామంలో విక్రయించేందుకు ప్రయత్నించారు. అయితే కొనుగోలుదారులు ఎవరూ ముందుకు రాకపోవడంతో ఆ బైక్‌ను మధు కార్ షెడ్‌లో దాచేందుకు తీసుకెళ్తుండగా కల్మల్ చెరువు ఎక్స్ రోడ్ వద్ద పోలీసుల వాహన తనిఖీల్లో పట్టుబడ్డారు. వారి విచారణ ఆధారంగా ఇతర దొంగతనాలకు సంబంధించిన వివరాలను పోలీసులు సేకరించి, జానీపాషాను కూడా అదుపులోకి తీసుకున్నారు. కేసులో మరింత దర్యాప్తు కొనసాగుతున్నది. దొంగతనాలకు సంబంధించిన ఇతర వివరాలు, వాహనాల యజమానులను గుర్తించే ప్రక్రియ కొనసాగుతున్నట్లు పోలీసులు తెలిపారు.ప్రజలు తమ వాహనాలను సురక్షితంగా పార్క్ చేసుకోవాలని, వాహనాలకు తప్పనిసరిగా లాక్ వేసుకోవడంతో పాటు వీలైనంత వరకు సీసీ కెమెరాల పరిధిలో నిలిపి ఉంచాలని పోలీసులు సూచించారు. పోలీసుల అప్రమత్తతతో మోటార్ సైకిల్ దొంగతనాల కేసులో నిందితులను త్వరితగతిన గుర్తించి అరెస్ట్ చేయడంలో సహకరించిన గరిడేపల్లి పోలీస్ సిబ్బందిని అధికారులు అభినందించారు.

# వరిగుంతంలో గ్రామసభలు నిర్వహించడంలో నిర్లక్ష్యమా?

- ఎనిమిది నెలల్లో రెండుసార్లే గ్రామసభలు.. అభివృద్ధి పనులేవీ అంటూ గ్రామస్తుల ఆవేదన
- గ్రామసభలు పెట్టాలని కోరినా స్పందన లేదని ఆరోపణలు.. పంచాయతీ నిధుల వినియోగంపై విచారణ జరపాలని డిమాండ్

సికె న్యూస్ మెదక్ జిల్లాకొల్చారం, ప్రతినిధి అక్టోబర్ 3 :మెదక్ జిల్లా కొల్చారం మండలం వరిగుంతం గ్రామంలో గ్రామపంచాయతీ పాలనపై గ్రామస్తులు, వార్డు సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సర్పంచ్, వార్డు సభ్యులు ఎన్నికై దాదాపు ఎనిమిది నెలలు గడుస్తున్నప్పటికీ, ఈ కాలంలో కేవలం రెండుసార్లు మాత్రమే గ్రామసభలు నిర్వహించారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామంలో ప్రజా సమస్యలపై చర్చించేందుకు గ్రామసభలు నిర్వహించాలని కోరుతున్నా, పాలకులు పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### గ్రామసభల నిర్వహణపై ప్రశ్నలు

గ్రామంలో నెలకొన్న సమస్యలు, అభివృద్ధి పనులు, పంచాయతీ నిధుల వినియోగంపై చర్చించేందుకు గ్రామసభలు నిర్వహించడం అవసరమని గ్రామస్తులు పేర్కొంటున్నారు. గ్రామసభ ఏర్పాటు చేయాలని అడిగితే, తర్వాత పెడతామని చెబుతూ పాలకులు ముందుకు సాగిపోతున్నారని ఆరోపిస్తున్నారు. సర్పంచ్‌తో పాటు ఉపసర్పంచ్ కూడా స్పష్టమైన సమాధానం ఇవ్వడం లేదని పలువురు గ్రామస్తులు, గ్రామ పెద్దలు, వివిధ పార్టీల నాయకులు ప్రశ్నిస్తున్నారు.

### ఎనిమిది నెలలైనా అభివృద్ధి పనులేవీ?

ఎన్నికల్లో గెలిచి ఎనిమిది నెలలు కావస్తున్నా గ్రామంలో చెప్పుకోదగ్గ అభివృద్ధి పనులు కనిపించడం లేదని గ్రామస్తులు విమర్శిస్తున్నారు. మరోవైపు పంచాయతీ నిధులు ఖర్చవుతున్నాయనే ఆరోపణలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో, నిధులు ఏయే పనులకు వినియోగించారు? గ్రామంలో చేపట్టిన పనుల వివరాలు ఏమిటి? అనే అంశాలపై అధికారులు స్పష్టత ఇవ్వాలని కోరుతున్నారు.





### వార్డు సభ్యులకు పనులు కేటాయించడం లేదా?

గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు వార్డు సభ్యులు ముందుకు వస్తున్నా, తమకు పనులు కేటాయించడం లేదని వారు ఆరోపిస్తున్నట్లు సమాచారం. పనులు చేసే అవకాశం ఇవ్వాలని కోరితే, పనులన్నీ తానే చేసుకుంటానని, ఇతరులకు ఇవ్వనని సర్పంచ్ చెప్పినట్లు వార్డు సభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులు విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని వారు కోరుతున్నారు.

### అధికారులు స్పందించాలి

వరిగుంతం గ్రామంలో గ్రామసభల నిర్వహణ, అభివృద్ధి పనులు, పంచాయతీ నిధుల ఖర్చులపై ఉన్న ఆరోపణలను సంబంధిత పంచాయతీ అధికారులు పరిశీలించాలని గ్రామస్తులు, వార్డు సభ్యులు విజ్ఞప్తి చేస్తున్నారు. గ్రామసభలు నిబంధనల ప్రకారం నిర్వహించేలా చర్యలు తీసుకోవడంతో పాటు, గ్రామానికి సంబంధించిన ఆదాయ వ్యయాల వివరాలను ప్రజలకు తెలియజేయాలని కోరుతున్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం, గ్రామాభివృద్ధి కోసం ఎన్నికైన ప్రజాప్రతినిధులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, సంబంధిత ఉన్నతాధికారులు ఈ అంశంపై స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని వరిగుంతం గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

- హుజూర్నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి



గరిడేపల్లి సీకే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు మండల పరిధిలో ఉన్న అప్పన్నపేట గ్రామంలోపలు కుటుంబాలను పరామర్శించిన హుజూర్నగర్ నియోజకవర్గం సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి గరిడేపల్లి మండలం అప్పన్నపేట గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దొంతి రెడ్డి సత్యనారాయణ రెడ్డి తండ్రిగారైన క్ దొంతి రెడ్డి వీరారెడ్డి మరియు పాత అప్పన్నపేట బీఆర్ఎస్ నాయకులు ఎల్లుట్ల రమేష్ వెంకటేశ్వర్లు తల్లి గారైన ఎల్లుట్ల లక్ష్మమ్మ కొద్దిరోజుల క్రితం మరణించడం జరిగింది వారి చిత్రపటానికి పూలమాలవేసి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ హుజూర్నగర్ మార్కెట్ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి నేరేడుచర్ల మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు ఎల్బీనగర్ సర్పంచ్ బోధ సైదిరెడ్డి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డిపల్లి సర్పంచ్ మాశెట్టి శ్రీహరి హుజూర్నగర్ మార్కెట్ మాజీ డైరెక్టర్ పిడమర్తి అంజి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రామ్ సైదులు వెంకటేశ్వర్లునాయక్ మండవ వెంకటేశ్వర్లుఇంజమూరి వెంకటేశ్వర్లు సోమయ్య సంజీవ గోపాల్ అమరారపు సతీష్ తదితరులు ఉన్నారు

# గంజాయి పట్టుకున్న పోలీసు సిబ్బందికి నగదు రివార్డులు

- గాదిగూడ ఎస్సై రమ్య, కానిస్టేబుల్ రాథోడ్ భరత్‌కు ప్రశంసా పత్రాలు, నగదు రివార్డులు
- గంజాయిపై సమాచారం ఇవ్వండి.. నగదు రివార్డు పొందండి
- గంజాయి రహిత జిల్లాగా ఆదిలాబాద్‌ను తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి: జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్



సికె.న్యూస్.ఆదిలాబాద్ :గంజాయి అక్రమ సాగు, రవాణా, విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటున్న ఆదిలాబాద్ జిల్లా పోలీసులు, గంజాయిని పట్టుకోవడంలో కీలకంగా పనిచేసిన పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ ప్రత్యేకంగా అభినందించారు.శనివారం స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయంలో గంజాయిపై సమర్థవంతంగా పనిచేసిన గాదిగూడ ఎస్సై రమ్య, కానిస్టేబుల్ రాథోడ్ భరత్‌లను జిల్లా ఎస్పీ ఆహ్వానించి ప్రశంసా పత్రాలతో పాటు నగదు రివార్డులను అందజేశారు. గంజాయి అక్రమ సాగుపై సమాచారం సేకరించి చర్యలు తీసుకోవడంలో సిబ్బంది చూపిన చొరవను ఎస్పీ అభినందించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. గంజాయి వంటి మత్తు పదార్థాల వల్ల యువత భవిష్యత్తు దెబ్బతింటుందని, గంజాయి అక్రమ సాగు, రవాణా, విక్రయాలను అరికట్టేందుకు పోలీసులు నిరంతరం చర్యలు చేపడుతున్నారని తెలిపారు. గంజాయిపై పోరాటంలో యువతతో పాటు ప్రజలు కూడా భాగస్వాములు కావాలని సూచించారు.

ప్రజలకు ఓపెన్ ఆఫర్:

జిల్లాలో ఎక్కడైనా గంజాయి మొక్కల సాగు, విక్రయాలు లేదా రవాణాకు సంబంధించిన సమాచారం ఉంటే నేరుగా జిల్లా ఎస్పీ నిర్వహిస్తున్న ఔఝ్రఁరాూజూజూ నంబర్ 8712659973కు సమాచారం అందించవచ్చని తెలిపారు. గంజాయి మొక్కలను పట్టించడంలో సహకరించిన వారికి నగదు రివార్డులు అందజేస్తామని పేర్కొన్నారు. సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

గంజాయి రహిత ఆదిలాబాద్ జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని, గంజాయి నిర్మూలనలో యువత ముందుండాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఘూా పిలుపునిచ్చారు.

# గ్రామాల అభివృద్ధి చెందుతున్న దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుంది..

- కొండాపురం గ్రామంలో కోటి ఐదు లక్షల పనుల అభివృద్ధికి శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే
- పలు అభివృద్ధి పనులకు ఘనంగా శంకుస్థాపన -- ఐదు గ్రామాలకు బస్సు సౌకర్యం ప్రారంభం ఎమ్మెల్యే ..



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల : ఈరోజు గద్వాల నియోజకవర్గం లోని కె. టి దొడ్డి మండలం పరిధిలో కొండాపురం గ్రామంలో సర్పంచ్ శ్రీ ఎస్. పవన్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ భవనం, మహిళా సమైక్య భవనం, వర్క్ షెడ్, హైస్కూల్ కాంపౌండ్ వాల్, హాస్పిటల్, పంట గోదాం తదితర అభివృద్ధి పనులకు గద్వాల నియోజకవర్గ శాసనసభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

అదేవిధంగా కొండాపురం, వెంకటాపురం, పగుంట, ముసలదొడ్డి, ఇర్కిచేడు గ్రామాల ప్రజల చిరకాల ఆకాంక్ష అయిన బస్సు సౌకర్యాన్ని కూడా ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గద్వాల ఆర్టీసీ డీఎం గారు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ...

కొండాపురం గ్రామంలో సర్పంచ్ గ్రామ అభివృద్ధి కోసం చేస్తున్న కృషిని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి పలు అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్తున్న సర్పంచ్ కృషిని ప్రశంసించారు.

గ్రామంలో నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవనం, మహిళా సమైక్య భవనం, వర్క్ షెడ్, హైస్కూల్ కాంపౌండ్, హాస్పిటల్, పంట గోదాం వంటి అన్ని నిర్మాణాలు గ్రామ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ఎమ్మెల్యే గారు తెలిపారు.

అదేవిధంగా ఎస్సీ వాడ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తామని, అక్కడి ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించేందుకు కృషి చేస్తామని అన్నారు.

ఎస్సీ వాడలోని అర్హులైన పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు అందేలా కచ్చితంగా చర్యలు తీసుకుంటామని, ఇళ్ల కోసం ఎదురుచూస్తున్న అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం ద్వారా ఇల్లు మంజూరు అయ్యేలా తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

కొండాపురం గ్రామానికి అవసరమైన మరిన్ని రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, విద్య, వైద్యం మరియు ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులను కూడా దశలవారీగా చేపట్టి గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు.

ఐదు గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, ఈ బస్సు సర్వీస్ ద్వారా కొండాపురంతో పాటు వెంకటాపురం, పగుంట, ముసలదొడ్డి, ఇర్కిచేడు గ్రామాల ప్రజలకు విద్యార్థులు, మహిళలు, రైతులు, ఉద్యోగులు మరియు సాధారణ ప్రజలకు రాకపోకలు మరింత సులభతరం అవుతాయని పేర్కొన్నారు.

మహిళల ఎమ్మెల్యేకు గజమాలతో ఘన స్వాగతం

కొండాపురం గ్రామ ప్రజలు, పెద్దలు, కార్యకర్తలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొనగా, ముఖ్యంగా మహిళలు భారీగా హాజరై ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి కి ఘన స్వాగతం పలికి గజమాల వేసి సన్మానించారు.

గ్రామ ప్రజల ఉత్సాహం, మహిళల ఘన స్వాగతం, యువత మరియు కార్యకర్తల భారీ పాల్గొనడంతో కార్యక్రమం అంగరంగ వైభవంగా మరియు విజయవంతంగా జరిగింది.

ప్రజల ఆకాంక్షలు నెరవేరేలా

అభివృద్ధి బాటలో కొండాపురం మరో గొప్ప ముందడుగు !

భవిష్యత్తులో కూడా గ్రామ అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు .

ఈ కార్యక్రమానికి మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంతు, ఆర్ టి సి డియమ్, జిల్లా సర్పంచ్ల సంఘం అధ్యక్షులు రాజశేఖర్, ఎంపీపీలు మాజీ విజయ్,రాజారెడ్డి, ఎంపీడీఓ, పంచాయతీ రాజ్ డిఈ , కె టి దొడ్డి మండల వివిధ గ్రామంలో సర్పంచులు, నాయకులు ఉరుకుందు,శేఖర్ రెడ్డి, పట్వారి తిమ్మారెడ్డి, రాజేష్ యుగంధర్ గౌడ్, తిమ్మారెడ్డి, శేఖర్ రెడ్డి,వార్డ్ మెబార్స్ కొమ్ము అశోక్, పటేల్, జమ్మన్నా, నాగరాజు,పద్మారెడ్డి, యస్ మల్లేష్, రాజేష్,చిన్న తిమ్మాన్న, పెద్ద తిమ్మన్నా,యస్ తిమ్మారెడ్డి,సోమిరెడ్డి, చిన్న శేఖర్ రెడ్డి,వల్లూరి నర్సిరెడ్డి, ఐజ వీరేష్, వాగిలి రంగస్వామి,కర్రె భీమ్ రెడ్డి,నారాయణ,ఎం రాజు,బొడ్డన్నలో కృష్ణ,మంగలి గోపి, వడ్డే నాగరాజు, లాటి ఈరప్ప,ఆశ వర్కర్స్, అంగన్వాడీ టీచర్స్, లు నాయకులు మహిళలు కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 28 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీకి అంకితమైన డా. నరేష్ జాదవ్‌కు ఎమ్మెల్సీ అవకాశం కల్పించాలి



సికె.న్యూస్. అదిలాబాద్ 28 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ జెండాను మోస్తూ, పార్టీ సిద్ధాంతాలు మరియు ఆశయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తూ నిరంతరం పార్టీ కోసం పనిచేస్తున్న ఆదిలాబాద్ డీసీసీ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్ గారికి ఎమ్మెల్సీ పదవి అవకాశం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కోరుతున్నారు.

కాంగ్రెస్ పార్టీ కోసం ఎన్నో సంవత్సరాలుగా అంకితభావంతో పనిచేస్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న డా. నరేష్ జాదవ్ గారు ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని వారు పేర్కొన్నారు. జిల్లాలోని ప్రతి కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్తను కలుపుకుపోతూ పార్టీని మరింత బలోపేతం చేయడంలో ఆయన కీలకంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయడంతో పాటు, కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో డా. నరేష్ జాదవ్ గారు ముందుంటున్నారని పేర్కొన్నారు. పార్టీ కోసం, ప్రజల కోసం ఆయన చేస్తున్న సేవలను గుర్తించి ఎమ్మెల్సీ పదవి అవకాశం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని కోరుతున్నారు.

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ గారి ప్రశంసలు పొందిన నాయకుడిగా డా. నరేష్ జాదవ్ గారికి పార్టీ అధిష్టానం తగిన గుర్తింపు ఇవ్వాలని, ఆయన సుదీర్ఘ పార్టీ సేవలను పరిగణనలోకి తీసుకుని ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని కాంగ్రెస్ శ్రేణులు విజ్ఞప్తి చేస్తున్నాయి.

# మాజీ ఎంపీటీసీ కృష్ణ మాతృమూర్తి పార్థివదేహాన్ని పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే ...



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల : ఈరోజు గద్వాల నియోజకవర్గం కె. టి దొడ్డి మండలం పరిధిలో పాతపాలెం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ కృష్ణ మాతృమూర్తి లక్ష్మమ్మ మృతి చెందారు. ఈ విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి వారి స్వగృహం చేరుకుని ఆమె పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగినది.ఎమ్మెల్యే గారి వెంటనే జిల్లా సర్పంచ్ల సంఘం అధ్యక్షులు రాజశేఖర్, నాయకులు వెంకన్న గౌడ్, మైలగడ్డ చంద్రశేఖర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పోటీ పరీక్షలకు ఉచిత మాక్ టెస్టులు




బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీలతరావు పుట్టినరోజు సందర్భంగా ఉచిత మాక్ పరీక్షలు

సీకే న్యూస్ ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఖమ్మం అక్టోబర్ 03 2026: తెలంగాణ బీసీ స్టడీ సర్కిల్ ఖమ్మం డైరెక్టర్ గోన శ్రీలతారావు పుట్టినరోజు సందర్భంగా స్టడీ సర్కిల్‌లో ఎస్సై, పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలకు కోచింగ్ తీసుకుంటున్న విద్యార్థినీ, విద్యార్థులకు టీఎస్ పోలీస్‌హబ్ ఆధ్వర్యంలో ఉచిత మాక్ పరీక్షలు నిర్వహించారు. టీఎస్ పోలీస్‌హబ్ మేనేజర్ కేతినేని రవికుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.తెలంగాణ ఎస్సై, పోలీస్ కానిస్టేబుల్ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు మాక్ పరీక్షలు ఎక్కడ రాయాలో ఇబ్బందులు పడకుండా, రాబోయే పరీక్షను ప్రాతిపదికగా తీసుకుని టీఎస్ పోలీస్‌హబ్ వేదికగా ప్రత్యేకంగా మాక్ పరీక్షలను రూపొందించారు. అభ్యర్థులు ప్రాథమిక స్థాయి నుంచి పూర్తిస్థాయి పరీక్ష వరకు క్రమపద్ధతిలో సాధన చేసే విధంగా ఈ పరీక్షలను నాలుగు దశలుగా రూపొందించారు.మొదటి దశలో సూక్ష్మ సాధనా పరీక్షలు, రెండో దశలో విభాగాల వారీ పరీక్షలు, మూడో దశలో చిన్న పరీక్షలు, నాలుగో దశలో పూర్తిస్థాయి మాక్ పరీక్షలు నిర్వహించేలా రూపొందించారు. దీని ద్వారా అభ్యర్థులు ముందుగా ప్రాథమిక అంశాలపై సాధన చేసి, అనంతరం విభాగాల వారీగా పరీక్షలు రాసి, చిన్న పరీక్షల ద్వారా తమ సన్నద్ధతను పరీక్షించుకుని, చివరగా పూర్తిస్థాయి మాక్ పరీక్షలు రాసే అవకాశం కల్పించారు.మాక్ పరీక్షలతో పాటు అభ్యర్థులకు అవసరమైన పాఠ్య నోట్స్, పరీక్షల శ్రేణి, సమాధానాల వివరణ, పనితీరు విశ్లేషణ, మార్గదర్శకత్వం వంటి సదుపాయాలను కూడా టీఎస్ పోలీస్‌హబ్ వేదికగా అందుబాటులోకి తీసుకువచ్చారు. అభ్యర్థులు పరీక్షల్లో చేసిన తప్పులను గుర్తించడంతో పాటు, ఏ అంశాల్లో మరింత సాధన చేయాల్సి ఉందో తెలుసుకునే విధంగా పనితీరు విశ్లేషణకు అవకాశం కల్పించారు.

మొత్తం 30 మాక్ పరీక్షలను ఉచితంగా అందిస్తూ, రోజుకు ఒక పరీక్ష చొప్పున 30 రోజుల పాటు ఉచితంగా పరీక్షలు రాసే అవకాశం కల్పించారు. ఎస్సై, పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలను లక్ష్యంగా పెట్టుకుని సిద్ధమవుతున్న అభ్యర్థులకు ఈ మాక్ పరీక్షలు పరీక్షా విధానంపై అవగాహన పెంచడంతో పాటు సమయపాలన, వేగం, కచ్చితత్వం మెరుగుపరుచుకునేందుకు ఉపయోగపడనున్నాయి.

డైరెక్టర్ గోన శ్రీలతారావు పుట్టినరోజును పురస్కరించుకుని బీసీ స్టడీ సర్కిల్ విద్యార్థులకు ఉపయోగపడేలా ఉచిత మాక్ పరీక్షలను అందించడం పట్ల విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నిరంతరం సాధన చేయాలని, మాక్ పరీక్షల ద్వారా తమ సన్నద్ధత స్థాయిని అంచనా వేసుకుంటూ లక్ష్య సాధన దిశగా ముందుకు సాగాలని టీఎస్ పోలీస్‌హబ్ మేనేజర్ కేతినేని రవికుమార్ సూచించారు.

# బహుజన రాజ్యాధికార సమరభేరికి భారీగా తరలిరండి కంగ్టి మండలంలో బీస్పీ నాయకులు



అక్టోబర్ (03) సి కె న్యూస్ అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి.ఠపటాన్‌చెరువు: మాన్యవర్ కాన్షీరాం 20వ వర్ధంతి సందర్భంగా అక్టోబర్ 9న పటాన్‌చెరువు ముదిరాజ్ భవన్‌లో నిర్వహించనున్న ‘బహుజన రాజ్యాధికార సమరభేరి’ సభకు బహుజనులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని బీఎస్పీ నారాయణఖేడ్ అధ్యక్షులు అనుముల తుకారం ఆధ్వర్యంలో జిల్లా ఉపాధ్యక్షులు బోర్గి భీమన్న పిలుపునిచ్చారు. నారాయణఖేడ్ ఇంచార్జ్ మైత్రి సాయిలు ఈ సందర్భంగా సభకు సంబంధించిన పోస్టర్లను విడుదల చేసి విస్తృత ప్రచారం నిర్వహించారు. బహుజనుల ఐక్యతను చాటుతూ, కాన్షీరాం ఆశయాలను స్మరించుకుంటూ అక్టోబర్ 9న పటాన్‌చెరువుకు ప్రతి బహుజనుడు తరలిరావాలని నాయకులు ఆహ్వానించారు. గ్రామ గ్రామం నుంచి ప్రజలు భారీగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. “అక్టోబర్ 9న పటాన్‌చెరువు కదలాలి.. బహుజనుల ఐక్యత చాటాలి.. కాన్షీరాం ఆశయాలకు నివాళి అర్పించాలి” అని నాయకులు పిలుపునిచ్చారు.

కార్యక్రమం కంగ్టి మండల అధ్యక్షులు ఓంకార్ కోఆర్డినేటర్ గౌతమ్ తదితరులు పాల్గొన్నారు

# డ్రగ్స్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ సహకరించాలి సవిత.

విద్యార్థులు క్రమ శిక్షణతో చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలి.

మహిళల భద్రత, రోడ్డు భద్రత పై ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి మంత్రి సవిత.

పెనుకొండ, సీకే న్యూస్ ప్రతినిధి డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి సవిత పిలుపునిచ్చారు. విద్యార్థులు క్రమ శిక్షణతో చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ వినియోగం, విక్రయాల గురించి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు లేదా టోల్ ఫ్రీ నంబర్ కు తెలియజేయాలని కోరారు.

పెనుకొండ లో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయం సమీపంలో ఎస్ఆర్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సొంత నిధులతో నిర్మించిన పోలీస్ పరేడ్ గ్రౌండ్ ను మంత్రి సవిత ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆపరేషన్ త్రిశూల్--అవేర్‌నెస్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, ఎస్పీ సతీష్ కుమార్, పోలీస్ అధికారులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు హాజరయ్యారు. డ్రగ్స్ మహమ్మారిని సమాజం నుంచి నిర్మూలించేందుకు ప్రభుత్వం పలు చర్యలు చేపడుతోందని మంత్రి తెలిపారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ చదువు, క్రీడల పై దృష్టి సారించాలని సూచించారు. యువతకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటోందని, స్థానికంగా పరిశ్రమలు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతున్న నేపథ్యంలో వాటిని సద్వినియోగం చేసుకునేలా విద్యార్థులు తమను తాము తీర్చిదిద్దుకోవాలని అన్నారు.

మహిళల రక్షణ బాధ్యత అందరిదీ:

మహిళల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని మంత్రి సవిత అన్నారు. మహిళలను గౌరవించాలని, వారి రక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కోరారు. వాహనాలు నడిపేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు సెల్‌ఫోన్ వినియోగాన్ని పరిమితం చేసుకోవాలని మంత్రి అన్నారు. అవసర మైన సందర్భాల్లో మాత్రమే ఫోన్లను ఉపయోగిస్తూ చదువు, క్రీడలు, క్రమ శిక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. జీరో డ్రగ్స్, మహిళలకు భద్రత, రోడ్డు భద్రత లక్ష్యంగా




ప్రజలు, యువత కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పోలీస్ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రతి భారతీయుడికీ నువ్వు స్ఫూర్తి!

ఇటీవల జరిగిన షైదుబాయ్ ఘటనపై అగ్రకథానాయకుడు చిరంజీవి స్పందించారు. తన ప్రాణాలను పణంగా పెట్టి ప్రయాణికుల ప్రాణాలు కాపాడిన భారత కెప్టెన్ స్మిత్ మచ్చర్‌పై ప్రశంసలు కురిపించారు. ఆ విపత్కర పరిస్థితుల్లో ఆయన హనుమాన్ చాలీసా పఠించారని తెలిసి తన మనసు చలించిపోయిందని చిరంజీవి అన్నారు. "తన ప్రాణాలు ప్రమాదంలో ఉన్నా.. తోటి వారి ప్రాణాలను కాపాడాలనే సంకల్పంతో అసమాన ధైర్యం ప్రదర్శించిన స్మిత్ మచ్చర్‌కు నా హృదయపూర్వక అభినందనలు. దాడికి గురై, తీవ్రంగా గాయపడిన స్థితిలోనూ సమయస్ఫూర్తితో స్పందించి, ఒక్కడై పోరాడిన ఆయన సాహసం ప్రతి భారతీయుడికీ గర్వకారణం. ఆ క్లిష్ట సమయంలో హనుమాన్ చాలీసా పఠిస్తూ మనోధైర్యాన్ని కూడగట్టుకున్నారని తెలిసి నా మనసు చలించింది. ఆ ఆంజనేయస్వామి అనుగ్రహం స్మిత్‌పై ఎప్పుడూ ఉండాలని, ఆయన త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను" అని చిరంజీవి తన పోస్టులో రాసుకొచ్చారు. కెప్టెన్ స్మిత్ ధైర్యసాహసాలపై సోషల్ మీడయాలో అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఆయన త్వరగా కోలుకోవాలని సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెడుతున్నారు. "భవిష్యత్తులో స్మిత్ మచ్చర్ నడిపే విమానంలో ప్రయాణం చేసే అవకాశం రావాలి. అలా వస్తే నేనెంతో అదృష్టవంతుడిని" అని బాలీవుడ్ అగ్రకథానాయకుడు సల్మాన్ ఖాన్ ట్వీట్ చేస్తూ.. ఆయన గొప్ప పని చేశారని కొనియాడారు. "ఆకాశంలో అసలైన హీరో. విమానంలో అలాంటి కఠినమైన సమయంలో స్మిత్ మచ్చర్ చూపిన అసాధారణ ధైర్యానికి, సమయస్ఫూర్తికి హృదయపూర్వక అభినందనలు. రక్తమోడుతున్నా.. కాక్‌పిట్ డోర్ తెరిచి, పెను విషాదాన్ని నివారించారు. 174 మంది ప్రాణాలను కాపాడారు. ఆయన నిజమైన వీరుడు, భారత్ గర్వించదగ్గ పుత్రుడు. ఆయన త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను" అని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు. "కెప్టెన్ మీరు ఎదుర్కొన్న పరిస్థితుల్లో మానవత్వంతో, ధైర్యంగా వేసిన ముందడుగు నిజంగా అద్భుతం.
త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నా" అని విజయ్ దేవరకొండ, "స్మిత్ మచ్చర్ మీరు నిజమైన హీరో" అని ఆర్ మాధవన్, "కెప్టెన్.. కర్తవ్య నిబద్ధతకు, అచంచలమైన ధైర్యానికి, అసాధారణ మేధస్సుకు మీరు ప్రతీకగా నిలుస్తారు" అంటూ రవికిషన్.. ఇలా సినీ ప్రముఖులు తన అభినందనలు, ప్రశంసలను సోషల్ మీడియాలో హోరెత్తిస్తున్నారు.

ఫో స్టార్!




# 'రాకా'లోనటించడం లేదు..

అల్లు అర్జున్, దర్శకుడు అట్లీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'రాకా'లో తాను నటిస్తున్నట్టు వస్తున్న వార్తలను ప్రముఖ నటి ఐశ్వర్య లక్ష్మి ఖండించారు. ఈ సినిమాలో ఆమె నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో కనిపించనున్నారంటూ కొద్ది రోజులుగా ప్రచారం జరుగుతోంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఈ ఊహాగానాలపై స్పందించిన ఆమె.. తన క్యాస్టింగ్ గురించి వస్తున్న వార్తల్లో నిజం లేదని స్పష్టం చేశారు. "లేదు.. నేను ఈ సినిమాలో భాగం కాదు. దయచేసి ఎవరైనా నన్ను ఈ సినిమాలో తీసుకోండి" అంటూ సరదాగా వ్యాఖ్యానించారు. దీంతో 'రాకా'లో ఐశ్వర్య లక్ష్మి నటిస్తున్నారనే ప్రచారానికి తెరపడింది. అల్లు అర్జున్, అట్లీ కలయికలో వస్తున్న తొలి చిత్రం కావడంతో 'రాకా'పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇందులో దీపికా పదుకొణె కథానాయికగా నటిస్తుండగా.. మృణాల్ ఠాకూర్, జాన్వీ కపూర్, రష్మిక మందన్న తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నట్లు సమాచారం. భారీ స్థాయిలో తెరకెక్కుతున్న ఈ సినిమా నటీనటుల ఎంపికపై ఇప్పటికే పలు ఊహాగానాలు వినిపిస్తున్నాయి.





# యూఎస్‌లో 'జైలర్-2' ర్యాంపేజ్..

సూపర్‌స్టార్ రజినీకాంత్ కథానాయకుడిగా నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన భారీ మల్టీస్టారర్ 'జైలర్ 2'పై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. సినిమా విడుదల సమీపిస్తున్న వేళ తలైవర్ బాక్సాఫీస్ సందడి మొదలైంది. ముఖ్యంగా అమెరికా మార్కెట్‌లో ఈ చిత్రం ప్రీ సేల్స్ ద్వారా ఆసక్తికరమైన రికార్డును నమోదు చేసినట్లు ట్రేడ్ వర్గాల సమాచారం. యూఎస్‌లో ఇప్పటికే లక్ష డాలర్ల మార్కును దాటిన 'జైలర్-2'.. తమిళ సినిమాల విభాగంలో అత్యంత వేగంగా 1.5 లక్షల డాలర్ల ప్రీ సేల్స్ మైలురాయిని చేరుకున్న చిత్రంగా నిలిచినట్టు తెలుస్తోంది. విడుదలకు ముందే ఈ స్థాయి స్పందన రావడంతో రజినీకాంత్ అభిమానుల్లో ఉత్సాహం మరింత పెరిగింది. ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నారు. సన్ పిక్చర్స్ నిర్మిస్తున్న సినిమాలో విద్యాబాలన్, ఎస్.జే. సూర్య తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. అక్టోబర్ 15న పాన్ ఇండియా స్థాయిలో పలు భాషల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది. తొలి భాగం విజయంతో సీక్వెల్‌పై నెలకొన్న అంచనాల మధ్య, ప్రీ రిలీజ్ బుకింగ్స్ సినిమా బాక్సాఫీస్ ప్రయాణంపై ఆసక్తిని పెంచుతున్నాయి.

# టీజర్‌తో ఆకట్టుకున్న 'మొహబ్బత్'



సంతోష్ రాజా, శ్రేయాస్ సేన్ జోడీగా నటిస్తున్న తాజా చిత్రం 'మొహబ్బత్'. రాయలసీమ నేపథ్యంలో జరిగిన యదార్థ సంఘటనల ఆధారంగా రూపొందుతున్న మ్యూజికల్ ఎమోషనల్ లవ్‌స్టోరీకి మ్యాక్ దర్శకుడు. ఏబీఎస్ ప్రొడక్షన్స్ పతాకంపై అఫ్రోజ్ షేక్ నిర్మించారు. తాజాగా సినిమా టీజర్‌ను ప్రముఖ హీరో నవదీప్, దర్శకుడు కరుణకుమార్ హైదరాబాద్‌లో ఆవిష్కరించారు. నవదీప్ మాట్లాడుతూ.. నిర్మాత అఫ్రోజ్ అమెరికాలో ఉద్యోగం చేస్తూనే సినిమా నిర్మాణంలోకి రావడం అభినందనీయమన్నారు. టీజర్‌లోని విజువల్స్ ఆకట్టుకున్నాయని, సినిమా విజయం సాధించాలని ఆకాంక్షించారు. నటుడు అజయ్ ఘోష్ మాట్లాడుతూ.. ఇది 'ప్రేమిస్తే' తరహాలో సాగే విభిన్నమైన భావోద్వేగ ప్రేమకథ అన్నారు. సునీల్ కశ్యప్ సంగీతం చిత్రానికి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని చెప్పారు. నిర్మాత అఫ్రోజ్ షేక్ మాట్లాడుతూ.. మంచి సినిమా అందించాలనే ఉద్దేశంతో ఎక్కడా రాజీపడకుండా చిత్రాన్ని నిర్మించామని, కథపై పూర్తి నమ్మకం ఉంద న్నారు. దర్శకుడు మ్యాక్ మాట్లాడుతూ.. ప్రేక్షకులకు కొత్త అనుభూతినిచ్చేలా సినిమాను రూపొందించా మని, ఇందులో అజయ్ ఘోష్ పాత్ర ప్రత్యేకంగా నిలుస్తుందని తెలిపారు. హీరో సంతోష్ మాట్లాడుతూ.. కడపలో జరిగిన యదార్థ ఘటన ఆధారంగా చిత్రాన్ని తెరకెక్కించామని, సినిమాటో గ్రఫీ, సంగీతం ప్రధాన బలాలుగా నిలుస్తాయని చెప్పారు. హీరోయిన్ శ్రేయాస్ సేన్ కూడా సినిమా విజయంపై విశ్వాసం వ్యక్తం చేశారు. సంగీత దర్శకుడు సునీల్ కశ్యప్ చిత్రంలోని పాటలు ప్రేక్షకులను అలరి స్తాయని తెలిపారు. త్వరలోనే 'మొహబ్బత్' ప్రేక్షకుల ముందుకు రానుంది.

# ఫస్ట్‌లుక్‌లో గాంధీగా ప్రతీక్ గాంధీ

'స్కామ్ 1992' వెబ్‌సిరీస్‌తో ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్న దర్శకుడు హన్సల్ మెహతా తెరకెక్కిస్తున్న తాజా చిత్రం 'గాంధీ'. మహాత్మా గాంధీ జీవిత చరిత్ర ఆధారంగా రూపొందుతున్న సినిమా నుంచి గాంధీ జయంతి సందర్భంగా మేకర్స్ ఫస్ట్‌లుక్‌తోపాటు తెరవెనుక చిత్రాలను విడుదల చేశారు. ఇందులో మహాత్మా గాంధీ పాత్రలో 'స్కామ్ 1992' ఫేమ్ ప్రతీక్ గాంధీ నటిస్తున్నారు. ఈ సందర్భంగా దర్శకుడు హన్సల్ మెహతా సోషల్ మీడియాలో గాంధీజీని స్మరించుకుంటూ భావోద్వేగపూరిత పోస్ట్ పెట్టారు. ఎక్కడికి వెళ్తున్నాడో కూడా స్పష్టంగా తెలియని ఒక సాధారణ యువకుడైన మోహన్‌దాస్ కరమ్‌చంద్ గాంధీ.. అనూహ్యంగా ప్రపంచం గుర్తించిన మహోన్నత వ్యక్తిగా ఎదిగారని పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ లేనంతగా నేడు ఆయన జీవిత ప్రయాణాన్ని అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందని, ఆయన అనుసరించిన అహింసా మార్గాన్ని గౌరవించాలని పిలుపునిచ్చారు. 1869 అక్టోబర్ 2న జన్మించిన మహాత్మా గాంధీ 1948 జనవరి 30న కన్నుమూశారు. ప్రముఖ రచయిత రామచంద్ర గుహ రచించిన పుస్తకాల ఆధారంగా ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్ తెరకెక్కుతోంది. గాంధీజీ వ్యక్తిగత జీవితం, ఆయన ఆలోచనలు, ప్రయాణాన్ని తెరపై ఆవిష్కరించేందుకు హన్సల్ మెహతా సిద్ధమవుతున్నారు. తాజాగా విడుదలైన ఫస్ట్‌లుక్, బీటీఎస్ చిత్రాలు సినిమాపై ఆసక్తిని పెంచుతున్నాయి.

